తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి: 03 | సంచిక : 6 | హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి | మంగళవారం 1-7-2025 | పేజీలు : 12 | వెల:రూ.5/

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

## పాశమైలారం కెమికల్
# ఫ్యాక్టరీలో భారీ పేలుడు



**రియాక్టర్ పేలి ఎగిసిపడిన మంటలు**
**పేలుడు ధాటికి వంద మీటర్లు ఎగిరిపడ్డ కార్మికులు**
**కుప్పకూలిన మూడంతస్తుల భవనం.. మరో భవనానికి బీటలు**
**తమ వాళ్ల ఆచూకీ తెలపాలంటూ బాధితుల ఆందోళన**
**మృతుల కుటుంబాలకు ప్రధాని మోదీ ప్రగాఢ సానుభూతి**
**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**
**సహాయక చర్యల పర్యవేక్షణకు సీఎస్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు**

పటాన్‌చెరు/సంగారెడ్డి, : పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో ఉదయం 9.30 గంటల ప్రాంతంలో కెమికల్ రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోయింది. దీంతో భారీ శబ్దం వచ్చింది. సుమారు మిగతా 2

5 దేశాలు.. 8 రోజులు..
## ప్రధాని మోదీ విదేశీ పర్యటన



దిల్లీ, ప్రధాని నరేంద్ర మోదీ ఎనిమిది రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించనున్నారు. జులై 2 నుంచి ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాల్లో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖలోని ఆర్థిక సంబంధాల కార్యదర్శి దమ్ము రవి వెల్లడించారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా తొలుత జూలై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఘనా మిగతా 2

## అర్ధరాత్రి నుంచే కొత్త రైల్వే ఛార్జీలు



దిల్లీ, కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్‌బుకింగ్‌లో నిబంధనల అమలుపై రైల్వేబోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ అర్ధరాత్రి నుంచి కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్ బుకింగ్‌లు అమలులోకి వస్తాయని తెలిపింది. తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు రైల్వేశాఖ ఆధార్‌ను తప్పనిసరి చేసిన రైల్వేశాఖ.. జులై 1 నుంచి అమలులోకి తీసుకురావాలంటూ అన్ని రైల్వే జోన్‌ల ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్లకు సర్క్యులర్ జారీ చేసింది. దీంతో అర్ధరాత్రి 12గంటల నుంచి పెంచిన రైల్వే ఛార్జీలు అమలులోకి రానున్నాయి. )సెకండ్ క్లాస్ ఆర్డినరీకి 500కి.మీ వరకు సాధారణ ఛార్జీలే ఉండనున్నాయి. 501 కి.మీ నుంచి 1500 కి.మీ వరకు టికెట్‌పై రూ.5బీ 201 కి.మీ నుంచి 2500 కి.మీ వరకు టికెట్‌పై రూ.10బీ 2501 నుంచి 3వేల కి.మీ వరకు మిగతా 2

## భారీ ఆర్థిక ఎజెండా

పలు బిల్లులకు సవరణలు?
పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో సభ ముందుకు


2

## కుదిపేస్తున్న భారీ వర్షాలు.

### కుప్పకూలిన 5 అంతస్తుల భవనం

దిల్లీ,:ఉత్తరాదిని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లను కుదిపేస్తున్నాయి. హిమాచల్‌లోని 10 జిల్లాలకు వాతావరణ విభాగం వరద హెచ్చరికలు జారీ చేసింది. శిమ్లాలో ఓ ఐదంతస్తుల భవనం కుప్పకూలింది. ముందుజాగ్రత్త చర్యగా అందులోని నివాసితులను అధికారులు ముందే అక్కడినుంచి ఖాళీ చేయించడంతో ప్రాణనష్టం తప్పింది. సమీపంలోని మరిన్ని భవనాలకూ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమ య్యారుహిమాచల్ ప్రదేశ్‌లో గత 24 గంటల వ్యవధిలో భారీ వర్షాలకు ముగ్గురు మృతి చెందారు. రాష్ట్రవ్యాప్తంగా 129 రహదారులు మూతపడ్డాయి. మండీ, సిర్మౌర్ జిల్లాల్లో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. సోలన్‌లో ఓ వంతెన కొట్టుకుపోయింది. రెడ్ మిగతా 2



# బనకచర్ల'కు అనుమతివ్వలేం



**అనుమతులు ఇవ్వలేమన్న కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ**
**ఏపీ ప్రాజెక్టు ప్రతిపాదన వాపస్.. ఇక తెలంగాణ జాగరూకతతో ఉండాలని నిపుణుల హెచ్చరిక**

హైదరాబాద్, : ఆంధ్రప్రదేశ్ తలపెట్టిన పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమ తులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తేల్చి చెప్పింది. ఇది ఆంధ్రప్రదేశ్‌కు ఊహించని ఎదురుదెబ్బ కాగా.. తెలంగాణ ప్రభుత్వానికి పెద్ద ఊరటగా మారింది. పోలవరం ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి నదీ జల వివాదాల ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) అవార్డును పరిశీలించాల్సి ఉంటుందని తెలిపింది.పర్యావరణ అనుమతులకు కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ)తో సంప్రదింపులు జరపడం అత్యవసరమని కూడా స్పష్టం చేసింది. నీటి లభ్యతపై అంచనాకు రావాలని పేర్కొంది. ఏపీ పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనపై జీకే చక్రపాణి నేతృత్వంలోని ఈఏసీ ఈనెల 17న వర్చువల్‌గా సమావేశమై చర్చించిందిప్రాజెక్టు నిర్మాణానికి ఏపీ ప్రతిపా దనతో పాటు.. ఈమెయిల్స్, వివిధ మార్గాల్లో వచ్చిన అభ్యంతరాలను కూడా పరిగణనలోకి తీసుకున్నది. ఈ ప్రాజెక్టు గోదావరి ట్రైబ్యునల్ 1980 తీర్పునకు విరుద్ధంగా ఉందని ఫిర్యాదులు వచ్చాయని మిగతా 2

## ట్రంప్, నెతన్యాహులపై ఫత్వా జారీ

**వారిని శత్రువులుగా ప్రకటించిన ఇరాన్ మతగురువు**
**ఈ నేతలకు ముస్లింలెవరూ సహకరించవద్దన్న గ్రాండ్ అయతొల్లా మకరెం షిరాజీ**
**వారికి మరణశిక్ష తప్పదని హెచ్చరిక**



టెహ్రాన్, జూన్ 30: ఇరాన్ మతగురువు అయతొల్లా నాసెర్ మకరెం షిరాజీ సోమవారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై అరబిక్ భాషలో ఫత్వా జారీ చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమే నీ, ఇతర సీనియర్ మతగురువులను బెదిరించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆయన ఈ ఫత్వా జారీ చేశారట్రంప్, నెతన్యాహులను శత్రువులుగా ప్రకటించారు. ఫత్వాలో షిరాజీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'ఇస్లామిక్ వ్యవస్థకు మూలస్తంభాలైన నాయకుల ప్రాణాలకు, మరీ ముఖ్యంగా సుప్రీం లీడర్ మిగతా 2

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## వైజ్ఞానిక పథంలో

నాలుగు దశాబ్దాల తరువాత మరొక భారతీయ వ్యోమగామి శభాంశు శుక్లా అంతరిక్షంలో అడుగు పెట్టడం దేశానికి గర్వకారణం. భూమికి నాలుగొందల కిలోమీటర్ల దూరంలో ఉన్న అంతరిక్ష పరిశోధనా కేంద్రంలో మువ్వన్నెల పతాకాన్ని ప్రదర్శించటం భారతీయులందరికీ సంతోషకరమైన అనుభూతి! భారత కాలమానం ప్రకారం %ా% అమెరికాలోని ఫ్లోరిడా కెన్నడీ అంతరిక్ష పరిశోధనాకేంద్రం నుంచి బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు బయల్దేరిన వ్యోమనౌక గ్రీస్ %ా% 28 గంటల పాటు ప్రయాణించి, గురువారం సాయంత్రం 4.30 గంటలకు అంతరిక్ష పరిశోధనాకేంద్రానికి విజయవంతంగా చేరింది. ఆ దృశ్యాలను దేశం టీవీల్లో ఆనందోత్సాహాలతో వీక్షించింది. అభివృద్ధి చెందిన దేశాల నుంచి వ్యోమగాములు అంతరిక్షంలోకి వెళ్లటం, రావటం ఇటీవలి కాలంలో సర్వ సాధారణ విషయమే అయినప్పటికీ- 1984లో రాకేశ్ శర్మ తరువాత మరొక భారతీయ పౌరుడు రోదసీ యాత్ర చేయడం ఇదే ప్రథమం. నాలుగు దేశాల అంతరిక్ష పరిశోధనా కేంద్రాలు సంయుక్తంగా తలపెట్టిన ఈ అంతరిక్ష అధ్యయన యాత్ర మానవాళి వైజ్ఞానిక పథంలో మరొక ముందడుగునాటి సోవియట్ రష్యా సహకారంతో 1984 ఏప్రిల్ మూడో తేదీన అంతరిక్షంలోకి వెళ్లిన రాకేశ్ శర్మ రోదసీలో అడుగిడిన మొట్టమొదటి భారతీయ వ్యోమగామిగా చరిత్రలో నిలిచాడు. రష్యాకు చెందిన ఇద్దరు వ్యోమగాములు, రాకేశ్ శర్మ బృందం అంతరిక్షంలో ఏడు రోజుల 21.40 గంటల పాటు గడిపింది. బయో మెడిసిన్, రిమోట్ సెన్సింగ్ తదితర రంగాల్లో 43 రకాల పరిశోధనలు చేసింది. వాతావరణం లేని రోదసీలో మందుల పనివిధానం ఎలా ఉంటుందో సాగించిన ప్రయోగం తరువాతి కాలంలో వ్యోమగాముల ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మరింత స్పష్టపరిచింది. ఒక భారతీయుడు రోదసీలో తొలి అడుగు వేయటానికి నాటి సోవియట్ సోషలిస్టు రష్యా అందించిన సహకారం చాలా గొప్పది. మనదేశం నుంచి రాకేశ్ శర్మ ఎంపికయ్యాక యూరీ గగారిన్ స్పేస్ సెంటర్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చింది. దిగ్విజయంగా యాత్రను ముగించాక- రాకేశ్ శర్మను కూడా తన వ్యోమగాముల స్థాయిలోనే గుర్తించి, యుఎస్ఎస్ఆర్ హీరో పురస్కారంతో గౌరవించింది. భారతదేశం కూడా రష్యన్ వ్యోమగాములు యూరీ మాలిషెవ్, గెన్నాడీ స్ట్రోకలోవ్ లు ఇద్దరికీ అశోకచక్ర పురస్కారం అందించింది. రెండు దేశాల మధ్య గొప్ప సుహృద్భావం పతాక స్థాయిలో ప్రదర్శితమైన సందర్భం అది. దానికి ముందూ, ఆ తరువాత కూడా అంతరిక్ష పరిశోధనల్లో రష్యా మన దేశానికి గొప్ప శాస్త్ర, సాంకేతిక సహకారం అందించింది.

తాజా రోదసీ అధ్యయనం అమెరికా నేతృత్వాన పోలండ్, హంగేరీ, ఇండియాల నుంచి ఒక్కొక్కరు చొప్పున మొత్తం నలుగురు వ్యోమగాముల బృందంతో సాగుతోంది. అంతరిక్ష కేంద్రంలో ఉండి, 14 రోజుల పాటు బృందం పరిశోధనలు నిర్వహిస్తుంది. మొత్తం 60 అంశాలపై పరిశోధనలు చేయాలని నిర్ణయించగా, ఇందులో మన ఇస్రో ప్రతిపాదించిన అంశాలు తొమ్మిది ఉన్నాయి. దీర్ఘకాలం పాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ఈ బృందం పరిశోధిస్తుంది. అంతరిక్షంలో ఉన్నప్పుడు కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగ నిరోధక వ్యవస్థపై కలిగే ప్రభావం గురించి అధ్యయనం చేస్తుంది. ఈ పరిశోధనల ద్వారా చేసే నిర్ధారణలు అక్కడి పరిస్థితులను అర్థం చేసుకోవటానికి, అధిగమించటానికి దోహదపడతాయి. నూతన ఆవిష్కరణలు చేయటానికి ప్రేరణ కలిగిస్తాయి. అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధనాకేంద్రం 90 నిమిషాలకొకసారి భూమి చుట్టూ తిరుగుతూ ఉన్నప్పుడు- అక్కడి నుంచి భూమి ఒక రంగుల బంతి వలె గోచరిస్తుంది.

# పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

మొదటి పేజీ తరువాయి

రెండు కిలోమీటర్ల వరకు చప్పుడు విని పించినట్లు స్థానికులు చెప్పారు. వంద మీటర్ల దూరం వరకు కార్మికులు ఎగిరిపడినట్లు సమాచారంఉధృతంగా మంట లు చెలరేగడంతో కార్మికులు వాటిలో చిక్కుకుపోయారు. మంటలు, ఘాటైన పొగ వల్ల కార్మికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. ప్రమాదంలో 19 మంది కార్మికులు మృతిచెందగా, 22 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, రెస్క్యూ టీం, ఫైరింజన్లు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పడానికి ప్రయత్నించాయి. గంటలకొద్దీ మంటలను ఆర్పేందుకు ఫైర్ సిబ్బం ది విశ్వప్రయత్నం చేశారు. పేలుడు ధాటికి మూడంతస్థుల భవనం కుప్పకూలిపోవడంతో అక్కడే పనిచేస్తున్న కొంతమంది కార్మికులు శిథిలాల కింద నలిగిపోయారు. ఎస్డీఆర్ఎఫ్, రెవెన్యూ, హైడ్రా బృందాలు శిథిలాల తొలగింపు చేపట్టాయి. శిథిలాల కింద ఎంతమంది కార్మికులు ఉన్నారో తెలియడం లేదు. మిన్నంటిన రోదనలు.. ఆందోళప్రమాదం జరిగినట్లు తెలియగానే పరిశ్రమలో విధులకు వచ్చిన వారి కుటుంబీ కులు పరిశ్రమ వద్దకు రోదిస్తూ వచ్చారు. కంపెనీలోని కార్మికుల ఫోన్లు చేస్తే స్విచ్ఛాఫ్ రావడంతో కార్మిక కుటుంబీకులు ఆందోళనకు గురయ్యారు. ఉదయం నుంచి ఫ్యాక్టరీ వద్దనే పడిగాపులు పడుతూ అక్కడ ఏర్పా టు చేసిన సెల్‌లో తమవారి పేర్లను రాసిచ్చారు. సాయంత్రం అవుతున్నా తమవారి ఆచూకీ తెలియకపోవడంతో బాధిత కుటుంబాలు ఆందోళన చేపట్టాయి. దీంతో పోలీ సులు వారిని అదుపు చేస్తూ శాంతింపజేయడానికి ప్రయత్నించారు. కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల తమ కుటుంబాల జాడ తెలియకుండా పోయిందని, వారు బతికి ఉన్నారా లేదా సమాచారం కూడా తెలియడం లేదని అధికారులను నిలదీశారు. దీంతో అధికారులు నచ్చజెప్పి బాధితులను శాంతింపజే శారు. కొనసాగుతున్న శిథిలాల తొలగింపు..మధ్యాహ్నం వరకు మంటలను ఆర్పివేసి శిథిలాలను తొలగించేందుకు రెస్క్యూ టీం విశ్వప్రయత్నం చేస్తోంది. గంటల తరబడి శ్రమిస్తున్నా ఇంకా శిథిలాలను తొలగించే పనిలోనే ఉన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రత్యేకంగా జనరేటర్లను తీసుకొ చ్చి శిథిలాల తొలగింపు కార్యక్రమం చేపడుతున్నారు. పూర్తి స్థాయిలో శిథిలాలను తొల గిస్తే తప్ప కార్మికుల జాడ తెలిసే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. ఫోరెన్సిక్ నిపుణుల రాక. భారీ విస్ఫోటనానికి రియాక్టరా లేదా హై ప్రెషర్ కారణమా అనే దర్యాప్తు జరుపుతున్నారు. ఇప్పటికే ప్రత్యేక బృందాల ద్వారా అధికారులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. మరోవైపు కంపెనీలో జరిగిన పేలుడుపై నిగ్గు తేల్చేందుకు ఫోరెన్సిక్ నిపుణులు హైదరాబాద్ నుంచి వచ్చారు. వారు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి పేలుడుకు గల కారణాలను వెల్లడించనున్నారు. కొందరు నిపు ణులు చెబుతున్న దానిబట్టి డ్రయ్యర్ యూనిట్‌లో తీవ్ర ఒత్తిడి వల్ల పేలుడు జరిగివుంటుందని భావిస్తున్నారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం. అగ్ని ప్రమాద బాధితులకు రక్షణ సహా య చర్యలు అందించడం కోసం సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పీ ప్రావీణ్య తెలిపారు. ప్రమాద బాధితుల వివరాలు తెలుసుకోవడానికి వారికి తక్షణ సహాయ చర్యల కోసం 08455 276155 నెంబర్ తో కూడిన కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రికార్డులు దగ్ధం.. హెచ్ఆర్ మేనేజర్ మృతిసిగాచి కెమికల్ పరిశ్రమలో జరిగిన భారీ పేలుడులో ఉదయం షిఫ్ట్‌కు వచ్చిన కార్మికుల వివరాలతో కూడిన రిజిస్టర్‌తో పాటు కంప్యూటర్లు ప్రమాదంలో కాలిపోయాయి. దీంతో ప్రమాదంలో విధులకు ఎంతమంది కార్మికులు వచ్చారు.. ఎవరెవరు హాజరయ్యారు అనే వివరాలు తెలియకుండా పోయాయి. అలాగే కార్మికుల వివరాలను నమోదు చేసుకునే మేనేజర్ సైతం ఈ ప్రమా దంలో మృతి చెందడంతో కార్మికుల వివరాలు తెలియడం కష్టంగా మారింది. ప్రధాని మోదీ ప్రగాఢ సానుభూతిసిగాచి కెమికల్స్ ఫ్యాక్టరీలో పేలుడు ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఘటన లో ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.2లక్షలు, గాయపడినవారికి రూ.50వేలు ప్రధా నమంత్రి జాతీయ సహాయ నిధి కింద ఇవ్వనున్నట్లు ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారుసీఎం రేవంత్ దిగ్భ్రాంతి.. నేడు ఘటనాస్థలికిసంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో జరిగిన ఘోర ప్రమా దంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి పాశమైలారంలో ప్రమాదం జరిగిన ఘటనా స్థలానికి వెళ్లనున్నారు. ప్రమాద బాధితులకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న సహాయక చర్యలను అక్కడున్న మంత్రులు దామోదర రాజనరసింహ, వివేక్‌ను అడిగి సీఎం రేవంత్‌రెడ్డి ఎప్పటికప్పుడు తెలుసుకున్నారసహాయక చర్యలపై సీఎస్, డీజీపీతోనూ సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. ప్రమా దంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న సహాయక చర్యలను నిరంతరాయంగా కొనసాగించేందుకు, వాటిని పర్యవేక్షించేందుకు ప్రభు త్వం తరపున ఒక కమిటీ ఏర్పాటు చేశా రు. సీఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ సీఎస్, లేబర్ డిపార్ట్‌మెంట్ పీఎస్, హెల్త్ సెక్రటరీ, ఫైర్ సర్వీసెస్ అడిషనల్ డీజీని ఈ కమిటీలో సభ్యులుగా నియమించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యల ను సిఫారసు చేసే బాధ్యతలను ఈ కమిటీకి అప్పగించారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సీఎం సూచించారు.

# 5 దేశాలు.. 8 రోజులు.. ప్రధాని మోదీ విదేశీ పర్యటన

మొదటి పేజీ తరువాయి

అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారన్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించి.. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారంపై భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఉన్న అవకాశాలపై నేతలిద్దరూ చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్తున్న ప్రధాని.. ఈ నేపథ్యంలో గ్లోబల్ సౌత్‌లోని పలు కీలక దేశాలతో భారత్ సంబంధాలను విస్తరించడమే లక్ష్యంగా తన పర్యటన కొనసాగించనున్నారు. దీంతో గత 11 ఏళ్లలో మోదీ అత్యంత సుదీర్ఘమైన దౌత్య పర్యటనల్లో ఇదీ ఒకటి కానుంది. జులై 9 వరకు కొనసాగే ఎనిమిది రోజుల పర్యటనలో ప్రధాని రెండు ఖండాలను కవర్ చేయనున్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒకేసారి ఐదు దేశాల్లో పర్యటించడం ఇది రెండోసారి. 2016లో ఆయన అమెరికా, మెక్సికో, స్విట్జర్లాండ్, ఆఫ్గానిస్థాన్, ఖతార్‌లో ఒకేసారి పర్యటించారు. అలాగే, 2015 జులైలో ఆయన ఎనిమిది రోజుల పాటు ఆరు దేశాల్లో పర్యటించారు. ఆ సమయంలో రష్యాతో పాటు మధ్య ఆసియా దేశాల్లో మోదీ పర్యటన కొనసాగింది. ఇకపోతే.. ఈసారి జరగనున్న సుదీర్ఘ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ తొలుత జులై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఘనాలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. ఈ పర్యటన సందర్భంగా మోదీ.. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించనున్నారు. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారం తదితర అంశాలపై ఆ దేశాధ్యక్షుడితో చర్చిస్తారని విదేశాంగ శాఖ తెలిపింది. అనంతరం ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగొలలో జులై 3, 4 తేదీల్లో పర్యటించనున్నారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. అనంతరం జులై 4న అర్జెంటీనాకు వెళ్లనున్న ప్రధాని మోదీ.. 5వ తేదీ వరకు అక్కడే పర్యటిస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించే అంశంపై అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో విస్తృత చర్చలు జరుపుతారు. ప్రధాని ద్వైపాక్షిక పర్యటన భారత్, అర్జెంటీనా మధ్య బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అనంతరం బ్రెజిల్‌లో 5నుంచి 8వ తేదీ వరకు ప్రధాని మోదీ పర్యటిస్తారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా జరగనున్న 17వ బ్రిక్స్ సదస్సులో పాల్గొని ప్రపంచంలో పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకోనున్నారు. ప్రపంచ పాలనా సంస్కరణలు, శాంతి, కృత్రిమ మేధస్సును బాధ్యతాయుతంగా ఉపయోగించడం, వాతావరణం, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక అంశాలతో పాటు పలు కీలక అంశాలను ప్రస్తావించే వకాశం ఉంది. అలాగే, ఈ సదస్సు నేపథ్యంలోనే పలువురు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అనంతరం 9న నమీబియాకు వెళ్లి.. ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. నమీబియా పార్లమెంటులోనూ ప్రధాని ప్రసంగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. నమీబియాలో ప్రధాని పర్యటన ఆ దేశంతో భారత్‌కు ఉన్న బహుముఖ, లోతైన చారిత్రక సంబంధాలను పునరుద్ఘాటిస్తోందని విదేశాంగ శాఖ పేర్కొంది.

# భారీ ఆర్థిక ఎజెండా

న్యూఢిల్లీ : రాబోయే పార్లమెంటు వర్షాకాల సమావేశాలు భారీ ఆర్థిక ఎజెండాకు వేదిక కానున్నాయి. ఇందులో పలు కీలక బిల్లులను తీసుకురావటానికి కేంద్రం సిద్ధమవుతున్నది. దీనికి ఇప్పటికే ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలుస్తున్నది. దేశ ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులకు ఊతమివ్వటం, విలువ సృష్టిని ప్రోత్సహించే లక్ష్యంగా ఈ ఆర్థిక ఎజెండా ఉండనున్నట్టు సమాచారం. పలు బిల్లులకు సవరణలు ఉండనున్నట్టు తెలుస్తున్నది. ఇందులో ది ఇన్సూరెన్స్ (సవరణ) బిల్లు, దివాలా మరియు దివాలా కోడ్ (ఐబీసీ), 2016లను పరిశీలన, ఆమోదం కోసం సభలో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని అధికారిక వర్గాలు చెప్తున్నాయి. వీటితో పాటు కొత్త సరళీకృత ఆదాయపు పన్ను బిల్లుపై పార్లమెంట్ సెలక్ట్ కమిటీ నివేదికను సమర్పించటాన్నిబట్టి.. ఆ చట్టాన్ని కూడా అదే సమావేశంలో ఆమోదించే అవకాశం ఉన్నదని వివరిస్తున్నాయిబీమా బిల్లు డివిడెండ్‌లను స్వదేశానికి తరలించటం, విదేశీ యాజమాన్యంలోని బీమా సంస్థల కీలక నిర్వహణ సిబ్బంది నియామకంపై ప్రస్తుత మార్గదర్శకాలు, షరతులను కూడా సడలించటంలో కీలకం కానున్నది. ఈ బిల్లు.. బీమా చట్టం, బీమా నియంత్రణ మరియు అభివృద్ధి అథారిటీ చట్టం, ఎల్ఐసీ చట్టాలను సవరిస్తుంది. ఎస్ఐసీ చట్టానికి చేసిన సవరణ ప్రభుత్వ యాజమాన్యంలోని బీమా సంస్థలకు సిబ్బంది నియామకం, శాఖ కార్యాలయాల ప్రారంభంపై పూర్తి స్వేచ్ఛను ఇవ్వటం ద్వారా వారికి మరింత స్వయంప్రతిపత్తిని ఇవ్వటం లక్ష్యంగా పెట్టుకున్నది. ఇక ఫిబ్రవరిలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టారు. ఈ ముసాయిదా చట్టాన్ని బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని లోక్‌సభ సెలక్ట్ కమిటీకి పంపారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల మొదటి రోజున కమిటీ తన నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. ప్యానెల్ దీనిని సమర్పిస్తే.. బిల్లును ఈ సెషన్‌లోనే తీసుకోవచ్చని విశ్వసనీయ వర్గాలు చెప్తున్నాయి.

# అర్ధరాత్రి నుంచే కొత్త రైల్వే ఛార్జీలు

మొదటి పేజీ తరువాయి

టికెట్‌పై రూ.15 చొప్పున పెంచారు. ఆర్డినరీ స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ఆర్డినరీ టికెట్లపై కి.మీకు అరపైసా చొప్పున పెంచగా.. మెయిల్/ఎక్స్‌ప్రెస్ (నాన్ ఏసీ) రైళ్లలో టికెట్లపై నాన్ ఏసీ ఫస్ట్, సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్ టికెట్లపై కి.మీకు ఒక పైసా చొప్పున పెంచారు. అలాగే, అన్ని రకాల రైళ్లలో ఏసీ అన్ని తరగతులకు కి.మీకు 2పైసలు చొప్పున పెంచుతున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. రిజర్వేషన్ ఛార్జ్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీల్లో మాత్రం మార్పు ఉండదని స్పష్టం చేసింది. ఇప్పటికే రిజర్వేషన్ చేసిన టికెట్లకు పెంచిన ఛార్జీలు అమలుకావని తెలిపింది. రోజువారీ ప్రయాణికుల ప్రయోజనాల దృష్ట్యా సబర్బన్ రైళ్ల ఛార్జీలు, నెలవారీ సీజన్ టిక్కెట్లలో ఎటువంటి మార్పులు చేయలేదని పేర్కొంది. అలాగే, రాజధాని, శతాబ్ది, దురంతో, వందే భారత్, తేజస్, హమ్‌సఫర్, అమృత్ భారత్, మహామాన, గతిమాన్, అంత్యోదయ, జన్ శతాబ్ది, యువ ఎక్స్‌ప్రెస్, ఏసీ విస్టాడోమ్ కోచ్‌లు, అనుభూతి కోచ్‌లు, ఆర్డినరీ నాన్- సబ్ అర్బన్ సర్వీసులు వంటి ప్రీమియర్, ప్రత్యేక రైలు సర్వీసులకు సైతం ఈ ఛార్జీల సవరణ వర్తిస్తుందని రైల్వే మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. దీని ప్రకారమే పీఆర్ఎస్, యూటీఎస్, మాన్యువల్ టికెటింగ్ వ్యవస్థలను అప్‌డేట్ చేసినట్లు తెలిపింది.

# బనకచర్ల'కు అనుమతివ్వలేం

మొదటి పేజీ తరువాయి

పేర్కొంది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో ముంపు సమస్య, న్యాయపరమైన అంశాలు ఉన్నాయని తెలిపింది

సీడబ్ల్యూసీని సంప్రదించి వరద జలాలను సమగ్రంగా అంచనా వేయాలని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ సిఫార్సు చేసింది. పర్యావరణ ప్రభావ అంచనా, టీఓఆర్, అంతర్రాష్ట్ర సమస్యల పరిష్కారాలకు సీడబ్ల్యూసీని సంప్రదించాలని సూచించింది. ఈ మేరకు పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు తిప్పిపంపింది. ముందుగానే మంత్రి ఉత్తమ్ లేఖ.. ఈఏసీ సమావేశానికి ముందే ఈనెల 16న కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్‌కు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. పోలవరం టీఓఆర్ మార్పులను కేంద్రం తిరస్కరించాలని కోరారు. ఏపీ ప్రభుత్వం పర్యావరణ అనుమతులు, గోదావరి ట్రైబ్యునల్ నిబంధనలను కాలరాస్తోందని లేఖలో పేర్కొన్నారు. అనుమతులు లేకుండానే ఏపీ ప్రాజెక్టుల విస్తరణకు పాల్పడుతున్నదని ఫిర్యాదు చేశారు. మొదటినుంచి ఫిర్యాదులు. పోలవరం-బనకచర్లకు అనుమతులు ఇస్తే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందంటూ మొదటినుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ తీరుపై ఫిర్యాదులు చేస్తూనే ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్రంపై ఈ అంశంలో పలుమార్లు ఒత్తిడి కూడా తీసుకువచ్చారు. బీజేపీ సర్కారు తెలంగాణకు అన్యాయం చేస్తుంటే రాష్ట్రంలోని ఆ పార్టీకి చెందిన 8 మంది ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రత్యేకంగా రాష్ట్రానికి చెందిన ఎంపీల కోసం పవర్ పాయింట్ ప్రజంటేషన్ కూడా ఏర్పాటు చేశారు. కేంద్రమంత్రులను అనేకమార్లు కలిసి తెలంగాణకు అన్యాయం జరగకుండా చూడాలని విజ్ఞప్తులు చేశారు. జాగరూకత అవసరం.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ ఒత్తిడి చివరకు ఫలించింది. అయితే, బనకచర్లపై తెలంగాణ రాష్ట్రం నుంచి వస్తున్న ఫిర్యాదులు, అభ్యంతరాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ ఇలా తాత్కాలిక ఉపశమనాన్ని ఇచ్చినట్లు నీటి పారుదల రంగ నిపుణులు భావిస్తున్నారు. తెలంగాణ నుంచి వ్యక్తమవుతున్న ఆందోళనలు తగ్గించడానికే కేంద్రం ప్రయత్నిస్తున్నదని వారు చెబుతున్నారుమరోరూపంలో, తగిన సమయం చూసుకొని బనకచర్ల ప్రాజెక్టుతో ఏపీ ప్రభుత్వం ముందుకు వెళ్లవ చ్చునని ఆ నిపుణులు అంటున్నారు. తెలంగాణ ప్రభు త్వం ఈ విషయంలో రానున్న రోజుల్లో మరింత జాగరూకతతో ఉండాల్సిన అవసరం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

# కుదిపేస్తున్న భారీ వర్షాలు.

మొదటి పేజీ తరువాయి

అలర్ట్ నేపథ్యంలో.. కాంగ్రా, మండీ, సోలన్, సిర్మౌర్ జిల్లాల్లో విద్యాసంస్థలకు సోమవారం సెలవు ప్రకటించారు. ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభం నుంచి రాష్ట్రంలో 20 మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. 2023లో వర్షాకాలంలో 550 మంది ప్రాణాలు కోల్పోయారుచార్‌ధామ్ యాత్ర పునఃప్రారంభం ఉత్తరాఖండ్‌లో వరదల కారణంగా నిలిచిపోయిన చార్‌ధామ్ యాత్ర సోమవారం పునఃప్రారంభమైంది. 24 గంటల నిషేధాన్ని ఎత్తేసినట్లు అధికారులు ప్రకటించారు. ఉత్తర్‌కాశీ జిల్లాలో కుంభవృష్టి కారణంగా యమునోత్రి జాతీయ రహదారిలోని సిలాయ్ బైండ్‌లో ఆదివారం కొండచరియలు విరిగిపడిన విషయం తెలిసిందే. దీంతో నిర్మాణంలో ఉన్న ఓ హోటల్ కుప్పకూలింది. ఈ ఘటనలో గల్లంతైన ఏడుగురి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు. యమునోత్రి రహదారికి మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు.

# ట్రంప్, నెతన్యాహులపై ఫత్వా జారీ

మొదటి పేజీ తరువాయి

మరణ శిక్షను ఎదుర్కోవాల్సి ఉంటుంది..

ప్రపంచంలో ఉన్న ముస్లింలందరూ ఏకతాటిపైకి రావాలని షిరాజీ పిలుపునిచ్చారు. ఇస్లామిక్ రిపబ్లిక్ నాయకత్వాన్ని బెదిరిస్తున్న అమెరికా, ఇజ్రాయెల్ నేతలను గద్దెదించేందుకు ఐక్యంగా పోరాడాలన్నారు. వీరికి ఏ ముస్లిం వ్యక్తి, ఇస్లామిక్ దేశమైనా మద్దతు సహకారం అందించినా అది హరాం లేదా నిషిద్ధం అవుతుందన్నారు. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు ఇటువంటి శత్రువులకు, వారి బహిరంగ నేరాలకు వ్యతిరేకంగా నిలబడాలి. వారు అతిపెద్ద శిక్షను ఎదుర్కొంటారు. ఇస్లాం కు ద్రోహం చేసే వారికి మరణశిక్ష తప్పదు. వారిపై ని స్సందేహంగా ప్రతీకారం తీర్చుకుంటాం.' అని హెచ్చరించారు.

# మంచినీరు, డ్రైనేజీ సమస్యలు తెలెత్తకుండా చర్యలు:

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:–
శేరిలింగంపల్లి డివిజన్ లోని కాలనీలల్లో, బస్తీలలో డ్రైనేజీ సమస్యలపై జలమండలి అధికారులు వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ కృష్ణ వారి బృందంతో కలిసి ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పొంగుతున్న డ్రైనేజీలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. అధికారులు, వివిధ శాఖలతో అధికారులతో కలిసి ఒకరికొకరు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. పాపిరెడ్డి నగర్, హెచ్ఏఎల్ కాలనీ మరియు పలు బస్తీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.



అందుకు జీఎం కృష్ణ స్పందిస్తూ కార్పొరేటర్ ఆదేశాల మేరకు డివిజన్ లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం నరేందర్ రెడ్డి, మేనేజర్ అభిషేక్ రెడ్డి, మేనేజర్ సందీప్ రెడ్డి, పాపిరెడ్డి నగర



అధ్యక్షులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, హెచ్ఏఎల్ కాలనీ ప్రెసిడెంట్ పరశురామ్, లింగారెడ్డి, కొండల్ రెడ్డి, కుమార్, సిద్దయ్య, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, నరేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్ డ్రెస్ పంపిణీ



దుబ్బాక: 30 జూన్ తెలుగు వెలుగు ప్రతినిధి
దుబ్బాక మున్సిపాల్టీ పరిధిలోని మల్లయ్యపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, కూకట్ పల్లి ఎస్ ఐ తౌడ సత్యనారాయణ స్పోర్ట్ డ్రెస్ లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ప్రభుత్వ బడిలో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ప్రభుత్వ బడులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ ప్రాంతంలో పుట్టినటువంటి బిడ్డగా ఇలాంటి పనులు చేయడం ఎంతగానో సంతోషాన్ని ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాంతానికి అఖిల రాజ్ ఫౌండేషన్ తరపున అనేక సేవా కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు. ఉపాధ్యాయ బృందంతో మాట్లాడుతూ మూతబడి తెరుచుకున్న బడిలో మొదటగా ప్రైమరీ స్థాయిలో 18 మంది పిల్లలు అడ్మిషన్లో కావడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వ బడి నీ కాపాడుకోవాలని కృషి చేసిన కీసర స్వామి కి అదే విధంగా గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేసారు. మల్లయ్య పల్లి ప్రభుత్వ బడికి డ్రెస్సులు ఇచ్చినందుకు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సాగర్, అనిల్, ఇనుప రవి తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ బృందం రాము, సూరిబాబు, వివి టీచర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణను కలుసుకున్న ఎన్ హెచ్ఆర్ సిసిబి నిర్వాహకులు




తెలుగు వెలుగు ప్రతినిధి
మర్యాద పర్వకంగా షాద్ నగర్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎసిపి ఎస్ లక్ష్మీనారాయణను జాతీయ మానవ హక్కుల మరియు నేర నియంత్రణ బ్యూరియా (ఎన్ హెచ్ఆర్ సిసిబి) సభ్యులు కలిశారు. జులై 2న బుధవారం రోజున షాద్ నగర్ వెంకటేశ్వర కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పేద మధ్య తరగతికి విద్యార్థి విద్యార్థిలకు స్కూల్ బ్యాగ్స్, స్లేట్స్ మరియు వాటర్ బాటిల్స్ అందించటానికి జాతీయ మానవ హక్కుల మరియు నేర నియంత్రణ బ్యూరియా తరుపున రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ మర్యాద పర్వకంగా మన షాద్ నగర్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ సర్ ని కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. దీనిపట్ల ఎసిపి లక్ష్మీనారాయణ సానుకూలంగా స్పందించి ఇట్టి కార్యక్రమాన్ని తాను విచ్చేసి వియవంతం చేస్తానని మాట ఇవ్వడం జరిగిందనీ నిర్వాహకులు మీడియా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది శ్రీహరి జనరల్ సెక్రటరీ, శ్రీధర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.. %ఖా

## షాద్ నగర్ మున్సిపాలిటీ 22 వ వార్డులో సీసీ రోడ్లకు శంకుస్థాపన



తెలుగు వెలుగు ప్రతినిధి
22వ వార్డు ఇంచార్జ్ అర్జున్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న ఈ రోజు మున్సిపాలిటీ లోని 22వ వార్డులో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న గారు. అదే విధంగా వార్డులో ఆయన పర్యటన చేశారు ప్రతి సమస్యను వార్డులోని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీ లో ఎలాంటి సమస్య అయిన లేకుండా చేస్తామని ఎమ్మెల్యే గారు తెలపటం జరిగింది.దానికి గానూ కాలని వాసులు ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వార్డు ఇంచార్జ్ తొలిమామిడి అర్జున్ లక్ష్మణ్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, అగనూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి,మాజీ కౌన్సిలర్స్ రాజేందర్ రెడ్డి, సరిత యాదగిరి యాదవ్, దంగు శ్రీనివాస్ యాదవ్, ముబారక్ అలీ ఖాన్,కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి మాజీ కౌన్సిలర్ రాయికల్ శ్రీనివాస్, నల్లమోని శ్రీధర్,వార్డు గోద మాధవులు, దిలీప్ ల్ కుమార్,కొప్పునూరు ప్రవీణ్, మరియు కాంగ్రెస్ నాయకులు కాలనీ ప్రముఖులు పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది..

## నిరాధారమైన రాతలు రాయడాన్ని ఖండిస్తున్నా... మెతుకు ఆనంద్



తెలుగు వెలుగు ప్రతినిధి
నిన్న మహా టీవీ కార్యాలయంపై జరిగిన సంఘటనను ఖండిస్తున్నాను. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు తావులేదు.సమాజంలో జరుగుతున్న మంచి, చెడులను విశ్లేషించి ప్రజలకు సమాచారం అందించడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యత. జర్నలిస్టు వృత్తిని నిబద్ధతతో నిర్వహిస్తూ సమాజంలో మంచి, చెడును బహిర్గతం చేస్తున్న నిజమైన జర్నలిస్టులు చాలా మంది ఉన్నారు. వారిపై ఎవరు దాడులు, బెదిరింపులకు గురిచేయరు.కొన్ని సంస్థలు, వ్యక్తులు జర్నలిజాన్ని భ్రష్టు పట్టించే చర్యలకు పాల్పడుతూ, సమాజాన్ని చెడు వైపు నడిపిస్తున్నారు, జర్నలిస్టుల విలువలను దిగజార్చుతున్నారు. ఇది సమాజానికి, పత్రిక, మీడియా స్వేచ్ఛకు మంచిది కాదు. తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉన్నత స్థాయి వ్యక్తులను టార్గెట్ చేసుకుంటున్నారు. తమ పైత్యాన్ని , ఉగ్రవాదాన్ని ప్రదర్శించిన మీడియా సంస్థలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు!. ఫోన్ టాపింగ్ వ్యవహారం రాష్ట్ర అంతర్గత భద్రతకు సంబంధించినటువంటి విషయం. దీనిపై విచారించేందుకు హైకోర్టు ఉంది, ప్రత్యేకంగా సిట్ ఏర్పాటు చేయబడింది. ఏమైనా విషయాలు ఉంటే వాళ్లు బయట పెట్టాలే తప్ప ఆధారాలు లేకుండా ఎవరో చెప్పారని ఇష్టం వచ్చినట్టు రాస్తే ప్రజాస్వామ్యంలో ఎవ్వరు కూడా ఊరుకోరు.గత కొంతకాలంగా కొన్ని మీడియా సంస్థలు కేసీఆర్ మరియు కేటీఆర్ గారి కుటుంబాన్ని టార్గెట్ గా చేసుకొని జుగుప్సాకరమైన శీర్షికలతో రాతలు రాసి ప్రచురిస్తూ ఉండటం ఏమాత్రం మంచిది కాదు. వారికి కూడా కుటుంబాలు ఉంటాయి అని ఆలోచించాలి. ఇటువంటి ఎల్లో జర్నలిజాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే పరిస్థితి ఉండదుమీకు నచ్చితే రాముడుగా చిత్రీకరించడం... లేకుంటే రాక్షసుడిగా చిత్రీకరించడం సరి కాదు.ఇలా నిత్యం మీ అక్షరం అమ్ముకుంటూ.... దానికి జర్నలిజం అని ముసుగు తొడగడం అవసరమా.. ఇలా తప్పుడు వార్తలు రాసిన, ప్రచారం చేసిన... తొక్కి నార తీసి.. తోకలు కత్తిరించి ...తోలు తీస్తారు నేటి జనం! తస్మాత్ జాగ్ర

## ప్రమాద స్థలాన్ని పరిశీలించినా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి



తెలుగు వెలుగు ప్రతినిధి
పాశమైలారం పారిశ్రామికీకవాడలో ప్రమాద స్థలాన్ని పరిశీలించినా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజ నరసింహ,తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ జి వివేక్ వెంకటస్వామి గారు, పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ గారు బాధితులకు అన్ని రకాల సహాయం అందేలా చూడాలని, గాయపడిన వారికి అత్యవసర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు.

# ఆటో కార్మికుడి మృతికి ఆర్థిక సహాయం

తెలుగు వెలుగు ప్రతినిధి
బొల్లారం మున్సిపల్ చర్చి బస్తి కి చెందిన యాదగిరి కుటుంబం పొట్టకూటి కోసం మహారాష్ట్ర నుంచి వచ్చి జీవిస్తున్నారు. యాదగిరి గత 10 సంవత్సరాలుగా ఆటో నడుపుతున్నాడు. యాదగిరి భార్య సత్యభామ ఆమె ఓ ప్రైవేటు స్కూల్లో ఆయాగా పనిచేస్తుంది. యాదగిరి నిన్న అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. భార్యాభర్తలు ఇద్దరు పని చేస్తే గాని పూట గడవని పరిస్థితి వారిది. కాలనీవాసులు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ని కలిసి ఆటో కార్మికుడు చనిపోయాడు సార్ కాబట్టి సహాయం చేయమని కోరగా ఆనంద్ కృష్ణారెడ్డి వెళ్లి అతని మృత దేహాన్ని చూసి ఆ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ ముగ్గురు పిల్లలు చూసి చలించి ఆ కుటుంబానికి అంత్యక్రియల కోసం, అలాగే మీ పిల్లలు చదువుకున్నప్పుడు ఏదైనా సాయం చేస్తా అని చెప్పడం జరిగింది. తనవంతుగా పదివేల రూపాయలు సహాయం చేయడం జరిగింది. కాలనీవాసులు ఆనంద్ కృష్ణారెడ్డి తో మాట్లాడుతూ చెప్పగానే వచ్చి మీరు పేద కుటుంబాన్ని ఆదుకున్నందుకు కృతజ్ఞతలు చెప్పారు. ఆనంద్ కృష్ణారెడ్డి



మాట్లాడుతూ ఒక మనిషి కష్టాలు ఉన్నప్పుడు ఇంకో మనిషి ఆదుకోవాలని మా నాన్నగారు ఎప్పుడూ చెప్పేవారు అలాగే ఆటో సోదరులందరికీ నాకు విన్నపం దయచేసి మీ ఆటోలకు ఇన్సూరెన్స్ ఉండాలి, మీకు ఇన్సూరెన్స్ ఉండాలని మీ అందరిని కోరుకుంటున్నాను అన్నారు. చనిపోయిన తర్వాత భార్య పిల్లలు అనాథలుగా కాకుండా ఉండేందుకు ఇన్సూరెన్స్ చేసుకొని కుటుంబానికి మేలు జరిగేలా చూడాలని అందరిని చేతులు జోడించి అభ్యర్థిస్తున్నట్లు చెప్పారు.

## బ్రాహ్మణ సంఘం పక్షాన వరుణ యాగము



సదాశివపేట జూన్ 30 తెలుగు వెలుగు ప్రతినిధి
పట్టణంలో శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం నందు తాలూకా బ్రాహ్మణ సంఘం పక్షాన వరుణ యాగము లోక కల్యాణర్థము నిర్వహిస్తూ అదే విధంగా శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి ఆశ్రమ వార్షికోత్సవం నిర్వహించడం జరుగు చున్నది ఇట్టి కార్యక్రమానికి తాలూకా బ్రాహ్మణ సంఘం సభ్యులు శ్రీ సంగమేశ్వర దేవాలయం భక్తబృందాం స్వామి వారి భక్తులు మరియు గ్రామ ప్రజలు పట్టణ భక్తులు కార్యవర్గం సభ్యులుహాజరైకార్యక్రమమును నిర్వర్తిస్తున్నారు

## శ్రీ.వారాహి దేవి, నవరాత్రి చండి హోమం మహోత్సవం



తెలుగు వెలుగు ప్రతినిధి
న్యాలకల్ మండలంలోని ముంగి గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ. ఆదిలక్ష్మి ఆశ్రమం లో నిర్వహించిన శ్రీ.వారాహి దేవి నవరాత్రి చండి హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలో పాల్గొనడం జరిగింది..ఈ కార్యక్రమంలో మాజీ ఇండస్ట్రియల్ ఛైర్మెన్ తన్వీర్ , మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ,రామలింగారెడ్డి ,మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి , ఏయంసి.వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి ,కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్ ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్ ,జిల్లా అధ్యక్షుడు నరేశ్ గౌడ్ ,కాంగ్రెస్ నాయకులు హుగ్గేలి. రాములు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు:


### జిల్లా యస్.పి. శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్.



సంగారెడ్డి జిల్లా జూన్ 30 తెలుగు వెలుగు ప్రతినిధి
జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (జూలై 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి. పరితోష్ పంకజ్ ఐపియస్. గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారుఅనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## కేసును సవాల్ గా తీసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు

మెదక్// వెల్దుర్తి// 30 జూన్ తెలుగు వెలుగు ప్రతినిధి
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో బ్యాంకులో చోరీకి ప్రయత్నించారు దుండగులు. వెల్దుర్తి మండల కేంద్రంలోని సెంటర్ బ్యాంకులో ఆదివారం అర్ధరాత్రి దొంగలు హల్చల్ చేశారు. బ్యాంకు వెనుక భాగం షోరూమ్ వద్ద ఖండం కొట్టి దుండగులు బ్యాంకులోకి ప్రవేశించారు. అలారం మోగడంతో దుండగులు అక్కడినుంచి పరారయ్యారు. ఆదివారం అర్ధరాత్రి వేళ బ్యాంకు సైరన్ మోగడంతో దుండగులు అక్కడ నుంచి పరారయ్యారు. ఆదివారం అర్ధరాత్రి వేళలు బ్యాంకు సైరన్ మోగడంతో ఒక్కసారిగా అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న వెల్దుర్తి పోలీసులు విచారణ చేపట్టారు. విషయం తెలుసుకున్న తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. గుర్తు తెలియని దుండగులు చోరీకి ప్రయత్నించడంతో బ్యాంకు సిబ్బంది ఇచ్చిన మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి వేళల బ్యాంకు వెనుక భాగం గోడ ధ్వంసం చేసి లోనికి ప్రయత్నించిన దుండగులు లాకర్ వద్దకు వచ్చి చోరీకి ప్రయత్నించగా ఒక్కసారిగా అల్లారం మోగింది. దీంతో అక్కడినుండి దుండగులు పరారయ్యారు.




విషయం తెలుసుకున్న తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్, తూప్రాన్ సిఐ రంగా కృష్ణ, వెల్దుర్తి ఎస్సై రాజు పోలీసులు విచారణ చేపట్టారు. సీసీ కెమెరాల ఆధారంగా దుండగులను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నట్లు కేసును సవాల్ గా తీసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని తెలిపారు

# జూలై 1 న లంబాడి హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవం

నిజాంబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి

తండా తండాలో లంబాడి నంగారా భేరి జెండా ఆవిష్కరణలు మూడావత్ రాంబల్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు లంబాడి హక్కుల పోరాట సమితి పిలుపు!రాష్ట్ర వ్యాప్తంగా లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్)ఆధ్వర్యంలో ప్రతి తండాలో "నంగారా భేరి" జెండా ఎగురవేయాలని రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుంది! జులై 1న రాష్ట్రంలో ఉన్న ప్రతి తండాలో లంబాడి హక్కుల పోరాట సమితి నగారా భేరీ జండా ఎగరవేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు ఇస్తున్నాం!మిత్రులారా లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్)1997 జూలై 1న ఆవిర్భవించింది. మా తండాలో మా రాజ్యం గ్రామాలకు దూరంగా ఉన్న తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని లక్ష్యంతో మేమెంత మందిమో మాకంతా వాటా కావాలనే నినాదంతో తేజావత్ బేల్లయ్య నాయక్ నాయకత్వంలో అవర్గమిచ్చిన లంబాడి (నంగారా భేరి) లంబాడి హక్కుల పోరాట సమితి సంఘం పోరాట ఫలితంగా గత కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో 3000 వేలకు పైగా నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసుకొని మా తండాలో మా రాజ్యం లక్ష్యాన్ని సాధించింది. మేమెత మందిమో మాకంత వాటా కావాలని, జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు రిజర్వేషన్లను పెంచాలని ఆరు శాతంగా ఉన్న గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి గత ప్రభుత్వంలో పెంచేల చేసుకున్నాం! ఇది లంబాడి హక్కుల పోరాట సమితి విజయం! అదేవిధంగా లంబాడీల భాష గోర్ బోలి ని 8 వ షెడ్యూల్లో చేర్చడం కోసం లంబాడి హక్కుల పోరాట సమితి పోరాటంతో ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపే విధంగా చేసుకున్నాం, లంబాడి హక్కుల పోరాట సమితి పోరాటం చేసి ఎన్నో సమస్యలను సాధించుకునం



భవిష్యత్తులో నిరంతరంగా లంబాడి జాతి ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయడంలో ముందు వరుసలో ఉంటదని విద్యార్థుల, ఉద్యోగుల, రైతుల , మహిళల పక్షాన లంబాడి జాతికి ఏ అన్యాయం జరిగినా లంబాడి హక్కుల పోరాట సమితి చూస్తూ ఊరుకోదని అందుకోసమే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లంబాడీలను ఐక్యం చేస్తూ భవిష్యత్తులో పోరాటంలో లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలు ముందుండాలని కోరుతున్నాములంబాడీల పై జరుగుతున్న దాడులను, కుట్రలను ఛేదించడం కోసం తండాల అభివృద్ధి లక్ష్యంగా రాబోయే రోజుల్లో మన తండాలను అభివృద్ధి పథంలో నడిపించాలి, మన భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చడం కోసం కేంద్ర ప్రభుత్వంపై జరిగే పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తున్నాం లంబాడి నంగారా బేరి .లంబాడి హక్కుల పోరాట సమితి (%హూనూహూ% )ఆవిర్భవించి 28 సంవత్సరాలు పూర్తి చేసుకుని 29వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా జులై 1న పెద్ద ఎత్తున జెండా లంబాడీ హక్కుల పోరాట సమితి ( %హూనూహూ%) నగారా భేరీ జెండాలు ఎగరవేసి సంబరాలు నిర్వహించుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ పిలుపు నిస్తున్నది మన తండాలలో లంబాడీల సంస్కృతి, సాంప్రదాయాలు రక్షించుకోవాలని, "లంబాడి నగరా బేరీ" లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ పిలుపునిస్తుంది.లంబాడి భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం!.గిరిజన గూడాలను/ లంబాడి తండాల గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించాలి. రాష్ట్ర బడ్జెట్లో బంజారాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. లంబాడి జాతి అభివృద్ధికి తండా డెవలప్మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలికాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో గిరిజనులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలిగిరిజన నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి నిమిత్తం గత ప్రభుత్వం మంజూరు చేసి సబ్సిడీ రుణాలను తక్షణమే విడుదల చేయాలి. రాజీవ్ యువ వికాసం పేరుతో గిరిజన కార్పొరేషన్లను నిర్వీర్యం చేసే కుట్రను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని, గిరిజన కార్పొరేషన్ల ద్వారానే గిరిజన నిరుద్యోగయువతి,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాంలి.రాష్ట్రంలో ప్రత్యేక %హూ%( గిరిజన) కమిషన్ ఏర్పాటు చేయాలిరాష్ట్ర లో అత్యంత జనాభా కలిగిన లంబాడి సామాజిక వర్గానికి రాష్ట్ర క్యాబినెట్లో స్థానం కల్పించాలిగిరిజనులకు జిల్లాను యూనిట్గాగా తీసుకొని అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలి.రాష్ట్రంలో ప్రభుత్వానికి ఏ అవసరం వచ్చినా ముందుగా లంబాడీల భూములగుర్తుకొస్తున్నాయి పరిశ్రమ, ఫార్మ పరిశ్రమలు, రోడ్లు ఏ పని అయినా హైదరాబాద్ చుట్టు పక్కలు ఉన్న లంబాడి భూములను గుంజుకుంటున్నారూ తక్షణమే విరమించుకోవాలని లంబాడీల భూములు జోలికి రావద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారులి.లంబాడీల పై మహిళల పై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలు, చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలీ తండాల అభివృద్ధి లక్ష్యంగా రాబోయే రోజుల్లో మన తండాలను అభివృద్ధి పథంలో నడిపించాలి, మన భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చడం కోసం కేంద్ర ప్రభుత్వంపై జరిగే పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ పిలుపునిచ్చారు

# చదువుతోపాటు క్రమశిక్షణ అత్యంత కీలకం..

### నేటి తరం యువత డ్రగ్స్ కి బానిస కావద్దు..

### ప్రభుత్వ, పరిశ్రమల సహకారంతో ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తున్నాం..

### పటాన్చెరు పట్టణంలో కేజీ నుండి పీజీ వరకు ఉచిత ప్రభుత్వ విద్య..జులై 15 నుండి పాలిటెక్నిక్ కళాశాల తరగతులు..-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు జూన్ 30 తెలుగు వెలుగు ప్రతినిధి

ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 4 కోట్ల రూపాయలతో నిర్మించిన అదనపు తరగతుల ప్రారంభోత్సవం ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రమశిక్షణ నేర్చుకోవడం అత్యంత కీలకమని.. జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే క్రమశిక్షణ బాటలు వేస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరులో విద్యార్థుల సౌకర్యం కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జులై 15 నుండి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.ప్రభుత్వం అందించే నిధులతో పాటు నియోజకవర్గంలోని పరిశ్రమల సి ఎస్ ఆర్ నిధులతో ప్రభుత్వ విద్యాసంస్థల భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారుపటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం డిగ్రీ కళాశాలలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో నాలుగు కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించిన 15 అదనపు తరగతి గదులను సోమవారం ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. భవనాలతోపాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకం మమ్ము చేయకుండా క్రమశిక్షణతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కళాశాలల ఉపాధ్యాయ బృందాలు విద్యార్థులను తమ సొంత బిడ్డల వలె విద్యాబుద్ధులు నేర్పించి వారిని ఉన్నత శిఖరాలకు తీసుకుని వెళ్లాలని కోరారు.ప్రస్తుతం సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ కి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని కోరారు.. మత్తు పదార్థాలకు సంబంధించి ఎటువంటి సమాచారం తెలిసిన వెంటనే కళాశాల ఉపాధ్యాయ బృందానికి లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వం ఇటీవల పటాన్చెరు నియోజకవర్గానికి మంజూరు చేసిన పాలిటెక్నిక్ కళాశాల కౌన్సిలింగ్ ప్రారంభమైందని.. జూలై 15వ తేదీ నుండి పటాన్చెరు పట్టణంలోని డిగ్రీ కళాశాలలో తాత్కాలికంగా తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. అతి త్వరలో పాలిటెక్ని కళాశాలకు సైతం భూమి కేటాయించి శాశ్వత భవనం నిర్మించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో విద్యాసంస్థల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న గ్లాండ్ ఫార్మా పరిశ్రమ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, గ్రాండ్ ఫార్మ పరిశ్రమ సిఎస్ఆర్ హెడ్ రఘురామన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, అశోక్, అఫ్జల్, వెంకటేష్, కళాశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## భాగ్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం...

### అభినందనలు తెలిపిన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ...



తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ భాగ్యనగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో అరికెపూడి గాంధీ సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ భాగ్యనగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని,నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాలో అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చాపరల శ్రీనివాస్ దాసు భాగ్యనగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సైదేశ్వర రావు,వైస్ ప్రెసిడెంట్లు చంద్రమౌళి, అంజనా, శ్రీనివాస గౌడ్, సత్యనారాయణ , జనరల్ సెక్రెటరీ రామలింగేశ్వర రావు, జాయింట్ సెక్రెటరీలు అనిల్ కుమార్, ఈశ్వర్ నిఖిల్, వెంకారెడ్డి, వినయ్ రాజా ట్రెజరర్ రాజేంద్రప్రసాద్ ,అసిస్టెంట్ బివి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బ్రహ్మానంద రెడ్డి, స్పోర్ట్స్ సెక్రెటరీ జనార్దన్,కల్చరల్ సెక్రెటరీ అశోక్ రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహాబలిపురం ఆలయాన్ని సందర్శించి ప్రశంసించిన కూకట్పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

ఎనిమిదవ శతాబ్దపు కాలంనాటి పురాతన ఆలయ%శీ% వినూత్న శైలి నిర్మాణంతో ప్రసిద్ధిగాంచిన మహాబలిపురం దేవాలయాన్ని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు సందర్శించారు. ఆలయ నిర్మాణ%శీ% రూపొందించిన శిల్పుల కళను కృష్ణారావు ప్రశంసించి ఈ తరహా చారిత్రక కట్టడాలు భావితరాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లికి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ ను కలుసుకున్న ఎన్ హెచ్ఆర్ సిసిబి నిర్వాహకులు

తెలుగు వెలుగు ప్రతినిధి

మర్యాద పర్వకంగా షాద్ నగర్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎసిపి ఎస్ లక్ష్మీనారాయణను జాతీయ మానవ హక్కుల మరియు నేర నియంత్రణ బ్యూరియా (ఎన్ హెచ్ఆర్ సిసిబి) సభ్యులు కలిశారు. జులై 2న బుధవారం రోజున షాద్ నగర్ వెంకటేశ్వర కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పేద మధ్య తరగతికి విద్యార్థి విద్యార్థిలకు స్కూల్ బ్యాగ్స్, స్లేట్స్ మరియు వాటర్ బాటిల్స్ అందించటానికి జాతీయ మానవ హక్కుల మరియు నేర నియంత్రణ బ్యూరియా తరుపున రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ మర్యాద పర్వకంగా మన షాద్ నగర్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ సర్ ని కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. దీనిపట్ల ఎసిపి లక్ష్మీనారాయణ సానుకూలంగా స్పందించి ఇట్టి కార్యక్రమాన్నీ తాను విచ్చేసి




వియవంతం చేస్తానని మాట ఇవ్వడం జరిగిందనీ నిర్వాహకులు మీడియా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది శ్రీహరి జనరల్ సెక్రటరీ, శ్రీధర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు..

## షాద్ నగర్ మున్సిపాలిటీ 22 వ వార్డులో సీసీ రోడ్లకు శంకుస్థాపన



తెలుగు వెలుగు ప్రతినిధి

22వ వార్డు ఇంచార్జ్ అర్జున్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న ఈ రోజు మున్సిపాలిటీ లోని 22వ వార్డులో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న గారు. అదే విధంగా వార్డులో ఆయన పర్యటన చేశారు ప్రతి సమస్యను వార్డులోని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీ లో ఎలాంటి సమస్య అయిన లేకుండా చేస్తామని ఎమ్మెల్యే గారు తెలపటం జరిగింది.దానికి గానూ కాలని వాసులు ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వార్డు ఇంచార్జ్ తొలిమామిడి అర్జున్ లక్ష్మణ్ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, అగనూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి,మాజీ కౌన్సిలర్స్ రాజేందర్ రెడ్డి, సరిత యాదగిరి యాదవ్, దంగు శ్రీనివాస్ యాదవ్, ముబారక్ అలీ ఖాన్,కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి మాజీ కౌన్సిలర్ రాయికల్ శ్రీనివాస్, నల్లమోని శ్రీధర్,వార్డు గోద మాధవులు, దిలీప్ ల్ కుమార్,కొప్పునూరు ప్రవీణ్, మరియు కాంగ్రెస్ నాయకులు కాలనీ ప్రముఖులు పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.. %ఖూ

## డి.వి.జి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్ధికసాయం అందజేసిన దొడ్ల రామకృష్ణ గౌడ్ ...



తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ డి.వి.జి ట్రస్ట్ ద్వారా అనారోగ్యంతో మృతి చెందిన వృద్ధురాలి అంత్యక్రియలకు దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆర్ధికసాయం అందచేశారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ కాలనీలో నివసించే భారతమ్మ (54) అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మజర్, వరలక్ష్మి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో స్వయంగా కూర్చుని పిల్లలను పాఠశాలకు చేర్చిన ఎమ్మెల్యే శంకర్

## సిండికేట్ కాలనీలో దేవగిరి సంచార జాతుల పిల్లలకు భవిష్యత్తు..
## స్వయంగా పిల్లలను ఆటోలో తీసుకువెళ్లిన ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"..

ఫరూక్ నగర్ ఎంఈఓ మనోహర్ కృషితో పేద పిల్లలకు విద్య ఆకలితో అలమటించడం తప్ప అక్షరం నేర్చు కోవడం తెలియని పిల్లలు.. అక్షరాల వైపు తమ పిల్లలను ఎలా నడిపించాలో కూడా తెలియని తల్లిదండ్రులు.. అలాంటి కడుపు పేద జీవులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా కలుసుకున్నారు.. తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను బడికి



చేర్చారు. స్వయంగా ఆటోలో పిల్లలతో పాటు కూర్చుని బడిదాకా ప్రయాణం చేశారు. షాద్ నగర్ పట్టణంలోని సిండికేట్ కాలనీలో సోమవారం కనిపించిన దృశ్యం ఇది. ప్రభుత్వ బడిని ప్రతి ఒక్కరికి చేరువచేసి చదువు చెప్పించాలన్నది అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం. అందులో భాగంగా గతంలో ఎన్నడూ లేనంతగా బడికిరాని పిల్లలను బడికి పంపించే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. ఇందులో భాగంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కుగా నిరుపేద పిల్లలను బడికి దగ్గర చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా సిండికేట్ కాలనీలో వెలివాడ పేరిట గుడిసెలు వేసుకుని జీవిస్తున్న నిరుపేద జీవులను ఎమ్మెల్యే స్వయంగా కలుసుకున్నారు. అక్కడ బడికి రాని పిల్లలు, యాచకులుగా, పాత ఇనుప సామాన్లు, సీసాలు ఏరుకునే పిల్లలు ఉన్నారని గుర్తించారు. వారిని బడిలో చేర్పించాలన్న ఆలోచనతో తల్లిదండ్రులతో మాట్లాడి 25 మంది పిల్లలను ఆర్టీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో చేర్చారు. ఎంఈఓ మనోహర్ కూడా ఈ



విషయంలో భాగస్వాములయ్యారు. బడికిరాని పిల్లల విషయంలో ఆయన కూడా ప్రత్యేక దృష్టి పెట్టడం విశేషం. చదువే భవిష్యత్తు.. చదివే ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తును ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలే ఆణిముత్యాలు గా రూపొందుతారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చదువులకు చాలా ప్రాధాన్యతనిస్తున్నామని, చిన్నపిల్లలు ఇకనుంచి పనులు చేయకుండా బడికి మాత్రమే వెళ్లేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, వారి తల్లిదండ్రులతో కూడా మాట్లాడతామని ఆయన పేర్కొన్నారు. ఏకీకృత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల పునరుద్ధరణ వంటి కార్యక్రమాలన్నీ చదువులను బాగు చేయాలనే ఉద్దేశంతోనే చేపడుతున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు పటిష్టంగా ఉంటే మధ్యతరగతి వర్గాలు కూడా అక్కడికే వస్తారని, ఫలితంగా వారి మీద ఫీసుల భారం చాలావరకు తగ్గుతుందని ఎమ్మెల్యే అన్నారు. బడికిరాని పిల్లలు ఎవరు దృష్టిలో ఉన్న తనకు సమాచారం ఇస్తే బడిలో చేర్పిస్తానని ఆయన అన్నారు. నిరుపేద కుటుంబాలలో ఉండే పిల్లలు చదువుకుంటేనే వారికి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బడిబాట కార్యక్రమానికి సహకరించిన ఎంఈఓ మనోహర్ తదితర సిబ్బందిని ఎమ్మెల్యే శంకర్ అభినందించారు



# జులై 7న ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలి

తెలుగు వెలుగు పొద్దుటూరు

గ్రామ అధ్యక్షులుగా బర్థుల మల్లేష్, ఉపాధ్యక్షులుగా .మాణిక్యం, శ్రీకాంత్ ఎన్నికఆదివారం రాత్రి సమయంలో గౌరవ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు గ్రామం, శంకర్పల్లి మండలంలోని క్రాంతియూత్ కమిటీ హాల్ నందు మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మాసాయిపేట యాదగిరి మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు కడిగాళ్ల ప్రవీణ్ కుమార్ మాదిగలు పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేపథ్యాన్ని, చరిత్రను, సాధించిన ఫలితాలు, సమాజానికి చేసిన మేలును, జులై 7 ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం, ఉద్యమానికి సహకరించిన వ్యక్తుల పట్ల కృతజ్ఞత చాటడం, భవిష్యత్ మాదిగల కర్తవ్యం తదితర అనేక విషయాలపై చైతన్యం చేస్తూ ప్రసంగించడం జరిగింది.ఈ సమావేశాన్ని %మీాఖీ% రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ ఏర్పాటు చేయడం జరిగింది.

అనంతరం ఎమ్మార్పీఎస్, నూతన గ్రామ కమిటీలని ఎన్నుకోవడం జరిగింది.

గ్రామ అధ్యక్షులు: బూర్దుల మల్లేష్ మాదిగ

ఉపాధ్యక్షులు: - నక్క మాణిక్యం మాదిగ బూర్దుల శ్రీకాంత్ మాదిగప్రధాన కార్యదర్శిబీ నక్క వినోద్ మాదిగఅధికారప్రతినిధి :బూర్దుల నరేందర్ మాదిగ కార్యదర్శిబీ నాని నందు







మాదిగమందుముల శ్రీనివాస్ మాదిగ

సహాయ కార్యదర్శి: -. విక్రమ్ మాదిగ. శ్రీకాంత్ మాదిగ

ప్రచార కార్యదర్శి:-

1 మహేష్ మాదిగ2. మల్లేష్

గౌరవ సలహాదారులు:- %దీ%. సిద్దు మాదిగ కార్యవర్గ సభ్యులువేణుగోపాల్ దాస. కుమాం. మహేష్,శ్రీనివాస్మాదిగ యువసేనమీా అధ్యక్షులు: నక్క జంగయ్య మాదిగ మాదిగ విద్యార్థి సమైక్య గ్రామ అధ్యక్షులు:- నక్క శ్రీధర్, నాని కార్తీక్ మాదిగ తదితరులను ఎన్నుకోవడం జరిగిందిఅలాగే వివిధ అనుబంధ విభాగాలను కూడా పునర్నిర్మాణం చేసుకోవాలని మాదిగల్ని ఐక్యంగా, ఒక బలమైన శక్తిగా మార్చి భవిష్యత్ ప్రయాణానికి సిద్ధం చేయాలని కోరడం జరిగిందిఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, నావచైతన్య యూత్ ప్రెసిడెంట్ నక్క గోపాల్,అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ %దీ%. మహేందర్,మల్లేష్, మహేష్, వంశీ, శ్రీధర్,శంకర్, సందీప్ మావన్, సురేష్, మాదిగ యువకులు, విద్యార్థులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు

### ములకలపల్లిలో
# పర్యటించిన ఎంపి, ఎమ్మెల్యేలు



తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట

నియోజకవర్గ పరిధిలోని ములకలపల్లి మండలంలో ఎంపి రామసహాయం రఘురామ్ రెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు సోమవారం పర్యటించారు. పలు గ్రామపంచాయతీలలో పర్యటించిన వారు ఈ సందర్భంగా రెండు కోట్ల అరవైఎనిమిది లక్షలతో పూర్తయిన అభివృద్ధి పనుల్కైన సీసీ రోడ్లు గ్రామపంచాయతీ భవనాలు బీటీ రోడ్లు అంగన్వాడీ భవనాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపలు చేశారు. ములకలపల్లి రైతువేదిక నందు క్రిస్టియన్ మైనారిటీ ద్వారా మంజూరైన కుట్టుమిషన్లు లబ్ధిదారులకు అందించారు. అదేవిధంగా కళ్యాణలక్ష్మి షాదీముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అకస్మాత్తుగా పేలి భారీ అగ్నిప్రమాదం



పటాన్చెరు మండలంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి కెమికల్స్ పరిశ్రమలో ఈ రోజు ఉదయం రియాక్టర్ అకస్మాత్తుగా పేలి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పేలుడు ధాటికి పరిశ్రమలో మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో కొందరు కార్మికులు ప్రాణాలు కోల్పోవగా, కొందరికి తీవ్రగాయాలు అవ్వడంతో వారిని తక్షణమే సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.వెంటనే స్పందించిన అంజిరెడ్డి గారు పరిశ్రమ వద్దకు చేరుకొని పరిస్థితిని అడిగి తెలుసుకొని, సంఘటన స్థలాన్ని పరిశీలించినరు మరియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి గారు జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్కూర్ రాజశేఖర్ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుడిని సన్మానించిన ఎమ్మెల్యే జారె



తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట

మండలంలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ కె నర్సింహారావు సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ నేపథ్యంలో పాఠశాలకు కొంత స్టేషనరీని అందజేశారు. ఈ నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సదరు ఉపాధ్యాయున్ని అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువకులే కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక లాంటివారు... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

యువ నాయకులు కార్యకర్తలే ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకలా ఉంటారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో సోమవారం మూసాపేట్ లోని పార్టీ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయవకాశాల్లో యూత్ కాంగ్రెస్ ప్రముఖ పాత్ర పోషిస్తుందనీ అన్నారు. రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు ,డివిజన్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నేరస్థులకు మూడేళ్ల జైలు శిక్ష

జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి

జూన్ 30: అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు నేరస్థులకు మూడు సంవత్సరాల జైలు శిక్ష, 25000 రూపాయల జరిమాన విధిస్తూ సంగారెడ్డి మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి తీర్పు వెల్లడించినట్లు జహీరాబాద్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. 2019 సంవత్సరం లో అప్పటి ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జహీరాబాద్ బస్ స్టాండ్ వద్ద అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఒరిస్సా రాష్ట్రం మల్కాంగిరి జిల్లా గంపకుండ గ్రామానికి చెందిన పవన్, అనిమేష్ అనే నిందితులను పట్టుకొని కేసు నమోదు చేశారు. అప్పట్లో వీరి వద్ద నుండి 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయగా సోమవారం రోజు నేరస్థులకు జైలు శిక్ష విధిస్తూతీర్పు చెప్పడం జరిగిందని ఆయన వివరించారు

# దేశ అంతర్గత వ్యవహారాల్లో ట్రంప్ జోక్యం చేసుకుంటే మోడీ అడ్డుకోకపోవడం విచారకరం...

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

సిబిఐ విచారణ పేరుతో కేసీఆర్ కుటుంబాన్ని సేవ్ చేయాలని కిషన్ రెడ్డి చూస్తున్నాడని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సత్యం శ్రీరంగం మాట్లాడారూ. కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా తెలంగాణాలో పర్యటించి అనేకమైన దుర్మార్గ మైన మాటలు మాట్లాడుతున్నార నీ ఢిల్లీ కాంగ్రెస్ కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏటీఎం లాగ మారిందని హోమ్ మంత్రి అమిత్ షా అంటున్నాడని కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఎటిఎం లాగ మారిందని అంటున్నాడని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా పీసీసీ అధ్యక్షునిగా అనేక పర్యాయాలు ఇదే కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఈ రాష్ట్రంలో అవినీతి పాలనా జరుగుతుందని, రాష్ట్రాన్ని దోచుకుంటున్నార నీ కెసిఆర్ కుటుంబం వీరి మీద సిబిఐ ఎంక్వయిరీ వేయ్యండనీ ఆధారాలు ఇస్తానని చెప్పారని గుర్తు చేశారు.సిబిఐ ఎంక్వయిరీ కాదు కనీసం కేసు కూడా పెట్టలేదు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కు క్యాబినెట్ అప్రూవల్ ఉందని సిగ్గు లేకుండా ఈటెల రాజేందర్ అనడం విచారకరమన్నారు. రేవంత్ రెడ్డి 18నెలల పాలనపై సిబిఐవిచారణ చేయాలని కేటిఆర్ అంటున్నారని మరి పది ఏండ్లలో తెలంగాణ ను దోచుకుంది మీరు కాదా అని ప్రశ్నించారు. కేటిఆర్ ఫోన్ ట్యాపింగ్ కాదు ఇది గులాబీ దొంగల గూడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, డెవలపర్లు ఎవ్వరినీ వదల్లేదు ఈ గులాబీ ముఠా ట్యాపింగ్ చేసి బ్లాక్మెయిల్ చేసి కోట్లు వసూలు చేసిన డీల్ మాఫియా, ఫోన్ ట్యాపింగ్ చేసి వేల కుటుంబాల ఉసురు పోసుకున్న వ్యక్తులు కల్వకుటుంబం అన్నారు. బీజేపీ అనుసరిస్తున్న విధానాలతో సమాజంలో అసమానతలు పెరిగి పేదలు మరింత పేదలుగాను కార్పొరేట్ శక్తులకు కోట్లాది రూపాయల్ని బ్లాక్ మనీ వెనకేసుకుంటున్నారని అన్నారు.



# బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం కి అంతా సిద్ధం

సనత్ నగర్ ( తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) జూన్ 30 ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం అమ్మవారి కళ్యాణం నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి ఆలయ పరిసరాలలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కళ్యాణాన్ని చూసేందుకు వివిధ ప్రాంతాల నుండి లక్షలాది మంది భక్తులు వస్తారని, దానిని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల పాటు ఎంతో వైభవంగా అమ్మవారి కళ్యాణాన్ని నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో అమ్మవారి కళ్యాణం ఆలయం లోపల నిర్వహించే వారని, చాలా మంది భక్తులకు కళ్యాణం చూసే అవకాశం ఉండేది కాదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆలయం బయట భారీ షెడ్డును నిర్మించి భక్తులు అందరూ వీక్షించే విధంగా షెడ్డు క్రింద కళ్యాణం నిర్వహిస్తూ వస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి కళ్యాణానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు. అనేకమంది దాతలు అల్పాహారం, భోజనం అందిస్తున్నారని వారికి అభినందనలు తెలిపారు. గత సంవత్సరం కళ్యాణంలో ఏర్పడిన ఆటంకాలు, ఇబ్బందులు ఈ సంవత్సరం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆలయం వద్దకు రాలేకపోయిన భక్తులు అమ్మవారి కళ్యాణాన్ని వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా వీక్షించే విధంగా





ప్రత్యక్ష ప్రసారం జరిగేలా ఏర్పాట్లు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కళ్యాణానికి ఒక్క ఇంకా ఒక్క రోజే ఉన్నా ఇంకా కళ్యాణం టికెట్ లు, వాలంటీర్ ల పాస్ లు, మీడియా ప్రతినిధులకు పాస్ లు ఇవ్వలేదని, వెంటనే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఆదేశించారు. మీడియా పాయింట్ ను యధావిధిగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. గడిచిన10 సంవత్సరాల నుండి ఉన్న విధానాలనే కొనసాగించాలని, కొత్త పద్ధతులను తీసుకొచ్చి విమర్శలకు గురికావద్దని హెచ్చరించారు. ఎంతో పవిత్రమైన కార్యక్రమాన్ని రాజకీయాలకు అతీతంగా, అందరి భాగస్వామ్యం తో జరిగేలా చూడాలని చెప్పారు. ప్రశాంత వాతావరణం లో కళ్యాణం జరిగే విధంగా షీ టీమ్ లు, మఫ్టీ పోలీసు లను నియమించాలని అన్నారు. భక్తులకు అందించేందుకు వాటర్ బాటిల్స్, వాటర్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 2 వ తేదీ బుధవారం నిర్వహించే రథోత్సవం కూడా ప్రశాంతంగా ఘనంగా జరిగేలా చూడాలని, ఎలాంటి ఆంక్షలు విధించవద్దని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఈవో మహేందర్ గౌడ్, అన్నపూర్ణ, సూపరింటెండెంట్ హైమావతి, సనత్ నగర్, అమీర్ పేట డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, నామన సంతోష్ కుమార్, కరుణాకర్ రెడ్డి, సురేష్ గౌడ్, కూతురు నర్సింహ, రాజేష్, బలరాం, శేఖర్, గోపిలాల్ చౌహన్, భూపాల్ రెడ్డి, ఆకుల రాజు తదితరులు ఉన్నారు.

# మాధవ్ నాయకత్వం పార్టీకి దిశానిర్దేశం: ఎమ్మెల్యే నల్లమిల్లి

తెలుగు – వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):

మాధవ్ నాయకత్వం పార్టీకి కొత్త దిశానిర్దేశం చేస్తుందని,ఆయన అనుభవం,పార్టీ పట్ల నిబద్ధత,రాజకీయ వారసత్వం పార్టీకి బలాన్ని చేకూరుస్తాయని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షునిగా ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా కొనసాగుతున్న పివిఎన్ మాధవ్ పేరు దాదాపుగా ఖరారు కావడంతో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం పార్టీ అధ్యక్ష పదవికి పివిఎన్ మాధవ్ ఒకరే నామినేషన్ దాఖలు చేయడంతో అధ్యక్ష పదవి ప్రకటించడం లాంఛనం మాత్రమే.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి, తూర్పుగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు.



నేడు మాజీ ఎమ్మెల్యే సత్తి

# తహసిల్దార్ కి వినతి పత్రం



తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):

బిక్కవోలు మండలం తహసిల్దార్ కార్యాలయంలో సీఎంఆర్ బకాయిల వెంటనే చెల్లించాలి,రైతులకు అన్నదాత సుఖీభవ(రెండేళ్లు) 40 వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నేడు (మంగళవారం) వినతి పత్రం ఇవ్వనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, అనపర్తి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. బిక్కవోలు మండలం పార్టీ నాయకులు, రైతులు, ప్రజా ప్రతినిధులతో కలిపి తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే సత్తి చెప్పారు.ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సత్తి కోరారు.

# కేపీహెచ్బీ కాలనీ కైత్లాపూర్ రేణుక ఎల్లమ్మ కళ్యాణ ఉత్సవం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...**

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

కెపిహెచ్బి కాలనీ ఏడవ ఫేస్( కైతలాపూర్ )వద్ద వేంచేసియున్న రేణుక ఎల్లమ్మ అమ్మవారి కల్యాణోత్సవం కన్నుల పండుగలా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి కళ్యాణాన్ని తిలకించారు. ఇక్కడే వేంచేసియున్న పెద్దమ్మ తల్లి బోనాలు సైతం ఘనంగా జరగక వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్ భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఫలించిన కేసీఆర్ ఎత్తుగడ

**ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

హైదరాబాద్, : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక విషయంలో కేసీఆర్ ఎత్తుగడ ఫలించిందని, బీజేపీ దోస్తానీ మరోసారి బహిర్గతం అయిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. కేసీఆర్ సూచనల మేరకే బలహీన నాయకుడు రామచంద్రరావును బీజేపీ అధిష్టానం తెలంగాణ అధ్యక్షుడిగా నియమించిందని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో బీజేపీలో బీఆర్ఎస్ విలీన ప్రక్రియ సాఫీగా జరగడం కోసమే రామచంద్రరావు ఎంపిక జరిగిందని ఆరోపించారు.సోమవారం సీఎల్పీ కార్యాలయంలో విప్ ఐలయ్య మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ అంటేనే అగ్రవర్ణాల పార్టీ అని, కేసీఆర్ ఆలోచనలు, డైరెక్షన్‌లో బీజేపీ పని చేస్తోందని, దీనికి నిదర్శనమే రామచంద్రరావు ఎంపిక అని విమర్శించారు. గతంలో కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీకి వెళ్లి బీజేపీ పెద్దలతో అర్ధరాత్రి సమావేశాలు నిర్వహించారని, బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేయడానికి కుట్ర జరిగిందని కవితనే స్వయంగా బయటపెట్టిందని గుర్తు చేశారు.



# ముగిసిన 3 నెలల బియ్యం పంపిణీ



మంచిర్యాల, : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రేషన్ కార్డు లబ్ధిదారులకు దొడ్డు రకం బియ్యానికి బదులు సన్న బియ్యం పంపిణీ చేస్తామని హామి ఇచ్చి అమలు చేస్తుంది. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఒకే సారి మూడు నెలల బియ్యం అందజేయాలని ఆదేశాలివ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా మూడు నెలల ఉచిత బియ్యం పంపిణీని ఈ నెల మొదటి వారం నుంచే ప్రారంభించింది. మంచిర్యాల జిల్లాలో మూడు (జూన్, జూలై, ఆగస్టు) నెలలకు సంబంధించి ఒక్కో యూనిట్ కు నెలకు ఆరు కిలోల చొప్పున 18 కిలోల చొప్పున పౌర సరఫరాల శాఖ అధికారులు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ నెలాఖరు వరకు జిల్లాలో 90 శాతం పంపిణీ పూర్తి చేశారు. బెల్లంపల్లి మండలంలో 85 శాతం, భీమినిలో 87 శాతం, చెన్నూర్ లో 92, దండేపల్లిలో 85, జైపూర్ లో 89, జన్నారంలో 88, కాసిపేటలో 94, కోటపల్లిలో 88, లక్షెట్టిపేటలో 90, మంచిర్యాలలో 96, మందమర్రిలో 86, తాండూరులో 89, వేమనపల్లిలో 88, నస్పూర్ లో 98, హాజీపూర్‌లో 87, భీమారంలో 88, కన్నెపల్లిలో 87, నెన్నెల మండలంలో 86 శాతం మంది లబ్ధిధారులు మూడు నెలల సన్న బియ్యాన్ని పొందారు. జిల్లాలోని 2,23,844 మంది రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులలో 2,00,179 మంది లబ్ధిదారులు రేషన్ తీసుకున్నారు.సెప్టెంబర్ నెల వరకు రేషన్ లేనట్టే...కాగా మిగిలిన పది శాతం లబ్ధిదారులకు ఇక లేనట్టే లెక్క. అంటే సుమారు 23,600 మంది కార్డుదారులు రేషన్ కోల్పోయారు. ఇప్పటి వరకు రేషన్ పంపిణీకి సంబంధించి గడువు పెంచుతూ ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో వివిధ కారణాలతో రేషన్ తీసుకోని లబ్ధిదారులకు నష్టం జరిగినట్టే. ఒక నెలలో నష్టపోతే మరో నెలలో తీసుకునే అవకాశం గతంలో ఉండేది, ప్రస్తుతం మూడు నెలలకు ఒకే సారి అవకాశం కల్పించడంతో రేషన్ తీసుకోని వారు తిరిగి పొందాలంటే సెప్టెంబర్ నెల వరకు ఆగాల్సిందే, ఈ మూడు నెలల బియ్యం నష్టపోయినట్టే.. సంబంధిత అధికారులు ముందు

# ఆదిలోనే అపశకునం.. అంగన్‌వాడీ కేంద్రానికి మోక్షమెప్పుడో?

గంభీరావుపేట, : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారుల కోసం నాణ్యమైన విద్యతో పాటు ఆ రోగ్యం కోసం నాణ్యమైన పోషక ఆహారాన్ని అందించేందుకు ఆదిలోనే అపశకునం ఏర్పడుతుంది. గంభీరావుపేట మండలంలోని ముస్తఫా నగర్ గ్రామంలో అంగన్వాడీ కేం ద్రం భవనాన్ని నిర్మించారు కానీ పూర్తి చేయ డం మర్చిపోయారు. స్లాబ్ మట్టుకు నిర్మా ణం చేసి వదిలేశారు. అద్దె భవనంలో నడుస్తున్న అంగన్వాడి కేంద్రంలో సరైన సౌక ర్యాలు లేక విద్యార్థులు, బాలింతలు అవస్థ లు పడుతున్నారు. సుమారు 5 సంవత్సారా లు గడుస్తున్న పనులు ప్రారంభించక పో వ డంతో భవనం చుట్టూ పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయిఎండకు ఎండి, వానకు తడిసి భవనం శిథిలావస్థకు చేరుకుంది. అం గన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందుతుం దనే ఉద్దేశంతోపడుతున్న బాధలు చూడలేకపోతున్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణులకు ప్రతిరోజు భోజనం పెట్టాల్సి ఉంటుంది, లేదని, ఇప్పటికైనా కలెక్టర్ చొరవ తీసుకొని పనులు పూర్తి చేయించి , అంగన్ వాడి కేం ద్రాన్ని పూర్తి స్థాయిలో నిర్మించాలని పిల్లల తల్లితండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# రైతుబజార్ కల నెరవేరేనా?

- ఇబ్బంది పడుతున్న ప్రజలు



ఘట్ కేసర్, జూన్ 30 : ఘట్ కేసర్ పట్టణంలో రైతు బజారు ఏర్పాటు చేయకపోవ డంతో రైతులు, చిరువ్యాపారులు తీవ్ర ఇ బ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కాంగ్రె స్ ప్రభుత్వ హాయాంలో రైతుబజార్ ఏర్పాటుకు స్థల సేకరణ జరుపగా నిర్మాణ కార్య రూపం మాత్రం జరుగలేదు. ఇక్కడి రైతులు పండించిన కూరగాయలను ఉప్పల్ మా ర్కెట్ కు తరలించాల్సి వస్తోంది. రైతు బజా రు ఉన్నట్లయితే దళారులకు తావులేకుండా రైతులే నేరుగా వారు పండించిన కూరగాయలను అమ్ముకునే అవకాశం ఉంటుంది.పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి ఇరువైపులా అక్కడక్కడ కూరగాయల దుకాణా లు ఉన్నా, చిరువ్యాపారులు మాత్రం కాలనీలలోని రోడ్లపక్కనే సంతలు ఏర్పాటు చేసు కుని వారవారం అమ్ముకుంటున్నారు. ఘట్ కేసర్ అంబేద్కర్ కాలనీ ఎదులాబాద్ రోడ్డు లో ప్రతి శుక్రవారం, బుధవారం ఈడబ్ల్యూఎస్ కాలనీలో, గురువారం ఎన్ ఎఫ్ సి నగర్ లో, పోచారం మున్సిపల్ పరిధిలోని అ న్నోజిగూడ ఎస్ఐజీ కాలనీ రోడ్డు, బైపాస్ సర్వీస్ రోడ్డులో కూరగాయల వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి.చుట్టుపక్కల కాలనీల మహిళలు జాతీయ రహదారి వద్దకు వెళ్లడం కంటే తమ కాలనీ సమీపంలో విక్రయిస్తున్న కూరగాయల మార్కెట్లకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ధరలు ఎలా ఉన్నా పెద్ద సంఖ్యలో వచ్చి కూరగాయలను కొనుగోలు చేస్తున్నారు. రోడ్ల పక్కనే పెట్టి అమ్మకాలు జరుపడం వల్ల పూర్తిగా జనాలతో రోడ్లు నిండి ఉండటంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎదులాబాద్ రోడ్డులో భారీ వాహనాలు, బస్సులు, లారీలు, ఇతర వాహనాలు వేగంగా ప్రయాణిస్తుంటాయి.కూరగాయలు కొనుగోలులో నిమగ్నమైన మహిళలు, వారి పిల్లలకు ఎప్పుడు ఏప్రమాదం ముంచుకొస్తుందో తెలియకుండా ఉన్నది. సాయంత్రం నుండి రాత్రి 10 గంటల వరకు సాగే ఈకూరగాయల వ్యాపారాలకు తగిన సదుపా యాలు కూడా లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. కూరగాయల వ్యాపా రుల వద్ద ఆయా మున్సిపాలిటీ వారు కొంత రుసుము వసూలు చేస్తున్నా వారికి ఎలాం టి సౌకర్యం కల్పించకపోవడం అన్యాయం.అటు రైతులు, కూరగాయల వ్యాపారులు ఇటు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలంటే కూరగాయలను ఒకే చోట అమ్ముకునే అవకాశం ఉండే రైతుబజార్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్లనే రైతుబజార్ నిర్మించడంలో ఆలస్యం జరుగుతుందని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కలెక్టర్ మను చౌదరి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యే క శ్రద్ధ తీసుకున్నట్లయితే రైతుబజార్ ఏర్పా టు త్వరలో నిర్మించడం కష్టమేమి కాదని పట్టణ, ఉమ్మడి మండల ప్రజలు చెప్పుకుంటున్నారు.గత జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి వెజ్, నాన్ వెజ్ బజార్ నిర్మాణాల కోసం ఘట్ కేసర్, పోచారం మున్సిపల్ ప్రాంతాలలో పలు స్థలాలను పరిశీలించిన విషయం తెలిసిందే. అదే కార్యరూపం దాల్చితే మాత్రం ఈప్రాంత రైతులకు, ప్రజలకు ఎంతోమేలు జరుగుతుందన్నదినిజం.

## ఖరీఫ్ సీజన్ ధాన్యం ఉన్నదా..?



మంచిర్యాల, : మంచిర్యాల జిల్లాలో 2024 వానా కా లం సీజన్‌కు సంబంధించి మిల్లుల్లో దిగిన సీఎంఆర్ ధాన్యం ఉందో..! లేదో..! తెలుసుకునేందుకు సివిల్ సప్లయ్ కమిషనర్ కార్యా లయం నుంచి ఆదేశాలిచ్చారు. వారం రోజుల్లోపు వానా కాలం సీజన్‌లో జిల్లాలోని 30 మిల్లులకు కేటాయించిన ధాన్యాన్ని తనిఖీ చేయనున్నారు. ఈ తనిఖీలతోనే మిల్లుల్లో ధాన్యం ఉందా! లేదా అనేది తేలడంతో పాటు, మిల్లుల్లో ఉన్న ధాన్యం ఆధారంగానే ఉన్నతాధికారులు వానా కాలం సీజన్ సీఎంఆర్‌కు ఎక్స్ టెన్షన్ ఇచ్చే అవకాశం ఉంటుం ది. తనిఖీల అనంతరం భయటపడనుంది.మిల్లుల్లో ఫిజికల్ వెరిఫికేషన్..జిల్లాలోని 30 మిల్లుల్లో ఎఫ్సీఐ అధికారులతో పాటు పౌరసరఫరాల శాఖ, పౌర సరఫరాల సంస్థ సభ్యులు జాయింట్ ఫిజికల్ వెరిఫికేషన్ (జేపీవీ) చేయనున్నారు. సివిల్ సప్లయ్ కమిషనర్ ముజామ్మిల్ ఖాన్ నుంచి అందిన ఆదేశాల మేరకు ఈ నెల ఆరవ తేదీలోపు తనిఖీలు చేసి నివేధికను ఉన్నతాధికారులకు అందజేయాల్సి ఉంటుం ది. నివేధిక ఆధారంగానే సీఎంఆర్ పెట్టేందుకు మిల్లర్లకు గడువు ఇవ్వనున్నారుతనిఖీల్లో భయటపడనున్న షార్టేజీ.2024- వానాకాలానికి సీఎంఆర్ కింద జిల్లాలో 30 బాయిల్డ్, రా రైస్ మిల్లులకు 78,879 మెట్రిక్ టన్నులు కేటాయిం చారు. మిల్లింగ్ చేసి 53,120 మెట్రిక్ టన్ను ల (1832 ఏసీకేల) బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉండగా ఇప్పటి వరకు 32,891 మెట్రిక్ టన్నులు (1134 ఏసీకేలు) అందజేశారంటే 62 శాతం సీఎంఆర్ పెట్టినట్టు. ఇంకా 20,229 మెట్రిక్ టన్నుల బియ్యం అందజేయాల్సి ఉంది. జేపీవీలో మిల్లుల్లో ధాన్యం ఉందో..! లేదో...! ఎంత ధాన్యం షార్టేజీ ఉందో భయటపడనుంది. 30 మిల్లుల్లో సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉండాలి కానీ ఇప్పటికే చాలా మిల్లు ల్లో ఖరీఫ్ ధాన్యం మాయమైనట్టు సమాచా రం. జేపీవీలో అది నిర్ధారణ కానుందని కొం దరు మిల్లర్లే బాహాటంగా చెప్పుకొస్తున్నార6 రోజుల్లో లెక్కింపు సాధ్యపడేనా..?సివిల్ సప్లయ్ కమిషనరేట్ కార్యాలయం నుంచి జూన్ 28వ తేదీన జిల్లాలోని మిల్లు ల్లో జాయింట్ ఫిజికల్ వెరిఫికేషన్ చేయాల ని ఆదేశాలు వచ్చినా ఇప్పటి వరకు ఇంకా సంబంధిత అధికారులు మొదలే పెట్టలేదు. ఆరు రోజుల్లో 30 మిల్లుల్లో ఉండాల్సిన 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం బస్తాలను కౌంటింగ్ సాధ్యపడుతుందా..? మిల్లుల్లో ధాన్యం బస్తాలు కౌంటింగ్ కు అనుకులంగా నిలువ చేసి ఉండవు, ఇలాంటి సమయంలో ధాన్యం అమ్ముకున్న మిల్లర్లు ఈజీగా బయటపడే అవకాశం లేకపోలేదు. మిల్లుల్లో ధా న్యం బస్తాలను కౌంటింగ్ కు అనుకూలంగా ఉంచాలని సంబంధిత శాఖ అధికారులు ఎన్ని సార్లు చెప్పినా ఏ ఒక్క మిల్లులో అలా ఉండవనేది జగమెరిగిన సత్యం. ఇలాంటి తరుణంలో ఆరు రోజుల్లో కౌంటింగ్ తూతూ మంత్రంగానే జరుగనుందా..! వేచి చూడాలి మరి...

## మీ సేవలో కొత్త సేవలు

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు**



హైదరాబాద్, : తెలంగాణ ఈగవర్నెన్స్‌కు ప్రతీకగా నిలిచిన మీ-సేవ.. పౌర సౌకర్యాల విస్తరణలో మరో ముందడుగు వేసింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్, భూముల మార్కెట్ వ్యాల్యూ సర్టిఫికెట్ వంటి కొత్త సేవలను సోమవారం ఆవిష్కరించింది. వీటి కోసం స్లాట్ బుకింగ్ వ్యవ స్థ అందుబాటులోకి వచ్చిందినూతన పౌర సేవల ప్రారంభం, మీ-సేవా కార్యక్రమాల పనితీరును మంత్రి శ్రీధర్‌బాబు సచివాలయంలో సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఐటీ మంత్రి మాట్లాడుతూ.. ఈ కొత్త సేవల ద్వారా ప్రజల కు మరింత పారదర్శకతతో కూడిన పాలన అందుతుందని చెప్పారు. భూమి, అపార్ట్‌మెంట్ విలువల అంచనాలను 24 గంటల్లోపు ఆమోదించేలా చర్యలు చేపడుతున్నట్టు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇకపై సమర్ధవంతంగా కొనసాగుతుందని తెలిపారు.'మీ-సేవ సెంటర్ లేదా ఆన్‌లైన్‌లో జిల్లా, గ్రామం వంటి వివరాలను సమర్పించి భూమికి సంబంధించిన తాజా మార్కె ట్ విలువను పొందొచ్చు. ఈ దరఖాస్తులను సంబంధిత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం త్వరితగతిన పరిశీలించి నిర్ణయిస్తుంది. మ్యారేజ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలోనూ స్లాట్ బుకింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టాం. దరఖాస్తుదారులు పెళ్లి ఫొటోలు, చిరునామా రుజువు, వయసు ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలిఆమోదం అనంతరం సర్టిఫికెట్‌ను ప్రత్యక్షంగా సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ నుంచి జారీ చేస్తారు. ఈ సేవల ద్వారా ప్రజలు అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. నిర్మాణ రంగం, స్థిరాస్తి కొనుగోళ్లు చేయాలనుకునే వారికి ఎంతో ఉపయోగపడుతుంది' అని తెలిపారు.ఈ కొత్త సేవలు అందుబాటులోకి తీసుకురావడం, రాష్ట్ర డిజిటల్ గవర్నెన్స్ దిశగా మరో కీలక అడుగు వేయనున్నట్టు తెలిపారు. ఇప్పటికే మీ-సేవాలో ఇసుక బుకింగ్ వంటి సేవలు మిళితమయ్యాయని, ఇకపై టీ-ఫైబర్, అదనపు కియాస్క్‌లు కూడా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేస్తామన్నారు.

## ఆదిలోనే అపశకునం.. అంగన్‌వాడీ కేంద్రానికి మోక్షమెప్పుడో?



గంభీరావుపేట, : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారుల కోసం నాణ్యమైన విద్యతో పాటు ఆ రోగ్యం కోసం నాణ్యమైన పోషక ఆహారాన్ని అందించేందుకు ఆదిలోనే అపశకునం ఏర్పడుతుంది. గంభీరావుపేట మండలంలోని ముస్తఫా నగర్ గ్రామంలో అంగన్వాడీ కేం ద్రం భవనాన్ని నిర్మించారు కానీ పూర్తి చేయ డం మర్చిపోయారు. స్లాబ్ మట్టుకు నిర్మా ణం చేసి వదిలేశారు. అద్దె భవనంలో నడుస్తున్న అంగన్వాడి కేంద్రంలో సరైన సౌక ర్యాలు లేక విద్యార్థులు, బాలింతలు అవస్థ లు పడుతున్నారు. సుమారు 5 సంవత్సారా లు గడుస్తున్న పనులు ప్రారంభించక పో వ డంతో భవనం చుట్టూ పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయి.ఎండకు ఎండి, వానకు తడిసి భవనం శిథిలావస్థకు చేరుకుంది. అం గన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందుతుం దనే ఉద్దేశంతో తాము పిల్లలను పంపుతున్నామని, సరైన భవనాలు లేక తమ పిల్లలు పడుతున్న బాధలు చూడలేకపోతున్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్య క్తం చేస్తున్నారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణులకు ప్రతిరోజు భోజనం పెట్టాల్సి ఉంటుంది, సరైన సౌకర్యాలు వారు కేంద్రాలకు రావడం లేదు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టిం చుకోవడం లేదని, ఇప్పటికైనా కలెక్టర్ చొరవ తీసుకొని పనులు పూర్తి చేయించి , అంగన్ వాడి కేం ద్రాన్ని పూర్తి స్థాయిలో నిర్మించాలని పిల్లల తల్లితండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.మధ్యలోనే వదిలేశారు'సుమారు 6 సంవత్సరాల క్రితం ఈ భవనానికి శంకు స్థాపన చేశారు. స్లాబ్ మ ట్టుకు నిర్మించి ప నులు మధ్యలోనే వదిలేశారు. శాశ్వత భవనం లేకపోవడంతో పిల్లలు ఇ బ్బందులు పడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించు కోవడం లేదు. కలెక్టర్ చొరవ తీసుకొని పక్క భవనాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

## సారు రారు.. తాళం తీయరు..

బోథ్,: ప్రతిరోజు ఉదయం విద్యార్థులు పాఠశాలకు రావాలి... సర్కారు బడికి ఉన్న తాళం చూసి తిరిగి ఇంటిముఖం మట్టాలి... పాఠశాలలు పునఃప్రారంభమై నెల రోజులు కావస్తున్న ఆ ప్రభుత్వ పాఠశాల ఇప్పటికీ తేర్చుకోలేదంటే అధికారుల నిర్లక్ష్యం కొట్టచ్చినట్లు కనబడుతోంది. దీంతో విద్యార్థులు విద్యకు దూరమ వుతున్న ఘటన. ఆదిలాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. నూతనంగా ఏర్పడిన సొనాల మండలంలోని మారుమూల ఆదివాసి గిరిజన గ్రామమైన మహదు గూడ లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఇంకా తేర్చుకోలేదుపాఠశాలకు కేటాయించిన ఉపాధ్యా యుడు రాక విద్యార్థులు పాఠశాలకు వచ్చి ఇంటికి తిరుగు ముఖం పడుతున్నారు. కొందరు విద్యార్థులు మాత్రం కొద్దిసేపు పాఠశాల వరండాలోనే కూర్చొని పుస్తకాల ను తెరిచి చదువుకోవడం జరుగుతోంది. పాఠశాలలు పునఃప్రారంభం అయినప్పటి నుండి ఉపాధ్యాయులు ఎవరు బడికి రావ డం లేదని విద్యార్థులు పాఠశాలకు వచ్చి తా ళం చూసి ఇంటికి వెళ్ళిపోతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ పాఠశాలలో పని చేస్తున్న ఒకే ఒక్క టీచర్ సైతం లాంగ్ లీవ్ లో ఉన్నాడని, ఎవరు కూడా పట్టించు కోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ఆదివాసీ గిరిజన బిడ్డలు విద్యకు దూరమవ్వాల్సిందేనా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆదివాసీ విద్యార్థుల పట్ల ఎందుకీ నిర్లక్ష్యం అని నిలదీస్తున్నా రు. పాఠశాలలో 20 మంది విద్యార్థులు ఉన్నారని వారి భవిష్యత్తు ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. సంబంధిత మండలం విద్యాధికా రి కల్పించుకొని వెంటనే పాఠశాలకు ఉపాధ్యాయున్ని కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు

# అందరివాడు రామచంద్రుడు

**ఉస్మానియా విద్యార్థి నాయకుడి నుంచి బీజేపీ అధ్యక్షుడిగా కిరీటం**

**రాడికల్స్‌ను ఎదురొడ్డి ఉస్మానియాలో ఏబీవీపీ జెండా ఎగరేసిన నేత**

**ఏబీవీపీ నేతగా పోరాడి పలుమార్లు పోలీసుల లాఠీ దెబ్బలు**

**అధిష్ఠానం అండదండలతో తెలంగాణ బీజేపీ చీఫ్‌గా అవకాశం**

హైదరాబాద్, : ఉస్మానియా వర్శిటీలో ఉద్యమాలు కొత్తకావు. తెలంగాణ ఉద్యమానికే కాదు.. విద్యార్థి సంఘాల పోరాటాలకు వర్సిటీ పుట్టినిల్లు. ఈ తరం వారికి విద్యార్థి సంఘాల పోరాటాలంటే పెద్దగా తెలియకపోవచ్చు. కానీ రెండు దశాబ్దల క్రితం వరకు విద్యార్థి సంఘాల పోరాటాలు, విద్యార్థి సంఘం ఎన్నికలు.. ఎమ్మెల్యే ఎన్నికలకు మించి ఉ త్కంఠగా సాగేవి.ముఖ్యంగా ఉస్మానియా లో విద్యార్థి సంఘాల ప్రభావం అంతాఇం తా కాదు. నాడు విద్యార్థి సంఘాల నాయకులుగా పనిచేసిన వారే ఆ తర్వాత రాజకీ యాల్లో క్రియాశీలపాత్ర పోషిస్తూ గవర్నర్లుగా, ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రు లుగా, రాష్ట్ర మంత్రులుగా అనేక పదవులు చేపట్టిన చరిత్ర ఉస్మానియాకు ఉంది. అక్కడి నుంచి వచ్చిన విద్యార్థి సంఘం నేతఅయిన రాంచందర్‌రావుకు కూడా దేశంలో అధికారంలో ఉన్న బీజేపీకి రాష్ట్ర అధ్యక్ష అవకాశం దక్కింది.మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ న్యాయవాది రాంచందర్ రావు పేరును జాతీయ నాయకత్వం ఖరారు చేయడంతో సోమవారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఆయనొక్కరే నామినేషన్ దాఖలు చేసిన తరుణంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన నియామకం లాంఛనమే. పబ్లిక్ వకీల్.1986లో అడ్వకేట్‌గా ప్రాక్టీస్ ప్రారంభించిన రాంచందర్‌రావు.. జిల్లా కోర్టులు, నాంపల్లి మెట్రోపాలిటన్ కోర్టులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయ సేవలందించారు. 2012లో హైకోర్టు ఆయనను సీనియర్ అడ్వకేట్‌గా గుర్తించింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో, హైకోర్టులో, ట్రిబ్యూనల్స్‌లలో క్రిమినల్, సివిల్, రాజ్యాంగ సంబంధిత కేసుల్లో ప్రాక్టీస్ చేస్తున్నారు. ప్రజల పక్షాన అనేక కేసులు వాదించి గెలిచారుఇక బీజేపీ నేతలకు న్యాయ సహాయం విషయంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు. ప్రజా సమస్యలపై, పార్టీ కార్యక్రమాల్లో భాగంగా ఉద్యమాలు చేసి జైలు పాలైన బీజేపీ నేతల పక్షాన న్యాయపోరాటం చేసి, జైలు నుంచి బయటకు తీసుకురావడంలో ప్రధానపాత్ర పోషించారాజకీయ ప్రస్థానం..1986లో బీజేపీలో చేరి



హైదరాబాద్‌లోని రవీంద్రనగర్ డివిజన్ నుంచి కార్పొరే టర్‌గా పోటీ చేశారు. బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా (1980-82), నగర ఉపాధ్యక్షుడిగా (1986-90) సేవలందించారు. బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్‌లో రామచంద్రరావు క్రియాశీల పాత్ర పోషించారు. లీగల్ సంయుక్త కన్వీనర్ (1999-2003), కన్వీనర్ (2003-06)గా బాధ్యతలు నిర్వర్తించారుజాతీయ లీగల్ సెల్ సంయుక్త కన్వీనర్ (2006-10), బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా (2007- 09), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా (2009- 12), ముఖ్య అధికార ప్రతినిధిగా (2012- 15) పనిచేశారు. 2015లో హైదరాబాద్-రంగారెడి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి శాసనమండలి సభ్యుడిగా ఎన్నికై 2021 వరకు ఫ్లోర్ లీడర్‌గా సేవలందించారు. బీజేపీ హైదరాబాద్ నగర అధ్యక్షుడిగానూ సేవలందించారుఅందరివాడు.. పార్టీ విధేయుడరాంచందర్‌రావుకు రాజకీయ వర్గాల్లో మంచి పేరుంది. పార్టీలో, బయట కలుపుగోలు మనిషిగా ఆయన్ను అందరూ అభి మానిస్తారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుం డా అందరితో నవ్వుతూ సఖ్యతగా మాట్లాడే నాయకుడు. పాత, కొత్త తరం నాయకులందరినీ కలుపుకుపోయే వ్యక్తిత్వం ఆయన సొంతం. రాంచందర్‌రావు ఎక్కడ ఉంటే అక్కడ నవ్వులుంటాయని, టెన్షన్ మటుమాయమవుతుందని పార్టీ నేతలంతా సరదాగా వ్యాఖ్యానిస్తుంటారవిధేయతకు కేరాఫ్ అడ్రస్‌గా.. హైకమాండ్ ఒక పని అప్పగించిందంటే అది పూర్తి చేసేదాకా కష్టపడతా రని ఆయన సన్నిహితులు వ్యాఖ్యాని స్తున్నా రు. ఇన్ని సుగుణాలు, రాజకీయ నేప థ్యం ఉన్నందునే పార్టీ జాతీయ నాయకత్వం ఆయనకు రాష్ట్ర పగ్గాలు అప్పగించింది. దీన్ని దృష్టిలో ఉంచుకునే పార్టీలోని సీనియర్ నేతలంతా ఆయనకు సంపూర్ణంగా మద్దతు పలికారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయినక్సలైట్లకు ఎదురొడ్డి.ఎన్ రాంచందర్ రావు అంటే న్యాయవాదిగా, మాజీ ఎమ్మెల్సీగా మాత్రమే ఈ తరానికి తెలుసు. కానీ విద్యార్థి రాజకీయాల్లోనే ఆయనో సంచలనం. ఉస్మానియా యూనివర్శిటీలో ఏబీవీపీ మనుగడలో లేని సమయంలో రాంచందర్‌రావు ఏబీవీపీలో చేరి ఆ సంఘాన్ని బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించారు. 1977 నుంచి 80 వరకు రైల్వే డిగ్రీ కాలేజీలో బీఏ చదువుతూ 3 ఏళ్ల పాటు ఏబీవీపీ అధ్యక్షుడిగా కొనసాగారు.ఆయన తండ్రి ప్రొఫెసర్. ఉస్మానియా వర్సిటీ పరిధిలోనే నివాసం ఉండే వారు. బ్రాహ్మణ కుటుంబం కావడంతో ఉద్యమాలకు స్వతహాగా దూరంగా ఉండేవారు. కానీ రాంచందర్‌రావు మాత్రం ఏబీవీపీలో ఉంటూ విద్యార్థుల పక్షాన ఉద్యమాలకు నాయకత్వం వహించడమే కాకుండా రాడికల్ స్టూడెంట్స్‌తో నేరుగా తలపడ్డ సందర్భాలెన్నో ఉన్నాయి. 1975 నుంచి 95 వరకు తెలంగాణ పూర్తిగా మావోయిస్టులకు అడ్డాగా మారిన సమయంలో వారికి ఎదురొడ్డి పోరాటం చేశారు.ఉస్మానియా లైబ్రరీలో రాంచందర్‌రావు ఉన్న సమయంలో ఏకంగా నక్సలైట్లు అక్కడికి వచ్చి, తీవ్రంగా దాడి చేయడమే కాకుండా కాళ్లు, చేతులు విరగ్గొట్టి వెళ్లారు. దాదాపు రెండు నెలలపాటు ఆసుపత్రిలో మంచానికే పరిమితమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఆ తర్వాత రాడికల్స్‌కు వ్యతిరేకంగా మరింత ఉధృతంగా పోరాటాలు చేశారు.విద్యార్థుల పక్షాన ఉద్యమాలు చేసిన రాంచందర్‌రావు అటు రాడికల్స్ దాడులతోపాటు ఇటు పోలీసుల చేతిలోనూ పలుమార్లు లాఠీ దెబ్బలు తిన్నారు. ఉద్యమాలు చేస్తూనే మరోవైపు ఎంఏ (1980-82), ఎల్ఎల్‌బీ

## రోడ్డుపై రాళ్లు తేలడంతో ప్రజలు నానా ఇబ్బందులు



కురుపాం తెలుగు ప్రతినిధి :

కురుపాం మండలం వబ్బంగి పంచాయితీ కి చెందిన కాకిలి నుంచి సాకి వెళ్ళేరోడ్డు సుమారు 5 నుంచి 6 కిలోమీటర్లు ఉండగా రోడ్డు మొత్తం అద్వాన్నంగా తయారైంది రోడ్డుపై రాళ్లు తేలడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. దయచేసి కాకలి నుంచి సాకి రోడ్డును తారు రోడ్డు వేసి ప్రజలకు విముక్తి కలిగిస్తారని ప్రజలు కోరుతున్నారు.

### 'సోంపురం ఆనందపురం

## రోడ్డును గాలికి వదిలేస్తారా?

**సిపిఎం జిల్లానాయకుడు చల్ల జగన్**



వేపాడ తెలుగు ప్రతినిధి :

వేపాడ రోడ్డుగా పిలిచే సోంపురం - ఆనందపురం రోడ్డు కు 36 లక్షలు ఎండిబి నిధులు కేటాయించి అప్పటి రాష్ట్ర మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ చేతుల మీద ప్రారంభించి ఏళ్ళ గడుస్తున్న వేపాడ- ఆనందపురం రోడ్డు పనులు పూర్తి చేయకపోవడం విచారకరమని సిపిఎం జిల్లా నాయకుడు చల్ల జగనన్నారు. సోమవారం వేపాడ మండల కేంద్రంలో గుంతల రోడ్డు వద్ద జగన్ మాట్లాడుతూ మండల కేంద్రానికి ప్రజలు రావాలన్న నా నా అవస్థలు పడుతున్నారన్నారు. పనులు మధ్యలో ఆపేసి కాంట్రాక్టర్ వెళ్ళిపోయారని అప్పటి జగన్ ప్రభుత్వం నిర్మాణం పూర్తి కాకపోయినా కూటమి ప్రభుత్వం కూడా శ్రద్ధ చూపకపోవడం వలన 29 పంచాయతీల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే వేపాడంటేనే బెంబేలెత్తిపోతున్న అధికారులు తక్షణమే స్పందించి వేపాడ - ఆనందపురం రోడ్డును పూర్తి చేసి మండలప్రజల రవాణా కష్టాలను తీర్చాలని జగన్ కోరారు.

### పదవి విరమణ పై వెళ్లిన

## ఉపాధ్యాయుడుకు ఘన సన్మానం



వేపాడ ఒ తెలుగు ప్రతినిధి :

మండలంలోని నీలకంఠ రాజపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల నుంచి పదవీ విరమణ పై వెళ్లిన ఉపాధ్యాయుడు చింతల గణేష్ మాస్టారు దంపతులకు ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేసి డిసిసిబి మాజీ చైర్మన్ వే చలపు వెంకట చిన రాము నాయుడు చేతుల మీదుగా ఘన సన్మానం చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం నీలకంఠరాజపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఏ శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పాఠశాల నుండి పదవీ విరమణపై వెళ్లిన చింతల గణేష్ మాస్టర్ దంపతులకు వేచలపు వెంకట చిన రామ నాయుడు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమములో మాజీ జెడ్పిటిసి మూకల కస్తూరి, మాజీ ఎంపీటీసీ వేచలపు జగ్గుబాబు, పాఠశాల కమిటీ చైర్మన్ కింతాడ సత్యవతి, పాటశాల ఉపాద్యాయులు, సి ఆర్ పి లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చౌర్లంగిలో పల్లెనిద్ర



**హిరమండలం** తెలుగు ప్రతినిధి :

స్థానిక ఎస్సై ఎండీ యాసిన్ సోమవారం చౌర్లంగి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాళ్లు కుటుంబాల వారిని పరామర్శించి వారి యోగక్షేమాలను వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని మారకద్రవ్యాలు వాడకం వలన జీవితాలు నాశనం చేసుకోవద్దు అంటూ అవగాహన కల్పించారు. అలాగే యువత ఎక్కువగా చెడు దారిన పడుతున్నారని వాటిని వీడి లక్ష్యసాధనలో ఉన్నట్లయితే జీవితం రానున్న కాలంలో మెరుగుపడుతుందని హాయిగా జీవనాన్ని సాగిస్తారని వారికి అవగాహన కల్పించారు. గ్రామంలో పేకాట ఇతర వ్యసనాలకు సెల్ ఫోన్ లో గేములు లోన్లు వాడి మరణాల మీదకు తెచ్చుకోవద్దని ఆయన యువకులు తెలిపారు. ఆన్లైన్ మోసాలలో సైబర్ నేరాలు పైన వారికి అవగాహన కల్పించారు గ్రామంలో ఎక్కడైనా సంఘ విద్రోహ చర్యలు చేపట్టినట్లయితే తక్షణమే పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. గ్రామములో ఇతర విషయాలపై వారికి అవగాహన కల్పించి ఐకమత్యంగా ఉండాలని కోరారు

# ఇందిరమ్మ ఇళ్లకు ఆషాఢం అడ్డు



సిద్దిపేట, : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ ఇల్లు' పథకం అమలులో సాంప్రదాయ ఆచారాలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయి. ప్రభుత్వం ఈ పథకంలో భాగంగా ఇంటి నిర్మాణాలకు తక్షణమే భూమి పూజలు చేసి పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, జిల్లాలోని మండలాల వారీగా లబ్ధిదారులకు నోటీసులు పంపుతూ అధికార యంత్రాంగం వేగంగా పనులు చేపడుతోందిఅయితే ప్రస్తుతం ఆషాఢ మాసం కావడంతో, పలుచోట్ల లబ్ధిదారులు భూమి పూజలు చేయడానికి ఆసక్తి చూపడం లేదు. ఆషాఢం మాసంలో ఇంటి పునాది వేయడం శుభం కాదు అనే నమ్మకంతో వారు భూమి పూజలను వాయిదా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు కొన్ని చోట్ల నిర్బంధంగా కార్యక్రమాలు నిర్వహించాలనే ఒత్తిడిలో ఉన్నప్పటికీ, లబ్ధిదారుల సహకారం లేకపోవడం వల్ల కార్యాచరణ మందగిస్తోంది.అనేక విధాలుగా ప్రజలను సముదాయించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నప్పటికీ, సంప్రదాయ విశ్వాసాలపై అవగాహన కల్పించడంలో లోపాలు కనిపిస్తున్నాయి. కొన్ని చోట్ల నాయకులు, ప్రజాప్రతినిధులు భూమి పూజలు చేయడాన్ని ముందుండి చేపడుతున్నప్పటికీ, సాధారణ లబ్ధిదారులు మాత్రం నిర్మాణ ప్రారంభంపై ఆలోచనలో పడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో పథకం విజయవంతం కావాలంటే ప్రజల సాంప్రదాయ నమ్మకాల్ని గౌరవిస్తూ, మాసాంతం వరకు సమయం ఇచ్చే దిశగా ప్రభుత్వం పునర్విమర్శించాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.

## విద్యాదానం..మహాదానం



**గజపతినగరం** తెలుగు ప్రతినిధి :

విద్యాదానం మహాదానమని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం మండలం కెంగువ గ్రామంలో సుమారు రూ.55లక్షల వ్యయంతో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని మంత్రి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ భవన నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించిన ప్రముఖ వ్యాపారవేత్త కేశవ్‌కుమార్, రౌండ్‌టేబుల్ ఇండియా విఆర్‌టి 77 సంస్థను, కృషి చేసిన వేద యువజన సంఘాన్ని, గ్రామస్తులను మంత్రి అభినందించారు. గ్రామస్తుల సుదీర్ఘ కలను నెరవేరుస్తూ భవన నిర్మాణాన్ని ప్రారంభించడానికి వచ్చిన మంత్రి శ్రీనివాస్‌ను కెంగువ గ్రామస్తులు మేళతాళాలు, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతించారు. రెండు అంతస్తుల్లో ఆరుగదులతో నిర్మించిన ఈ భవనాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడారు. అత్యంత దయనీయ స్థితిలో ఉన్న ఈ పాఠశాల భవనం స్థానంలో సామాజిక స్ఫూర్తి నింపిన సంస్థలు, వ్యక్తుల సహకారంతో మూడు నెలల్లోనే కొత్త భవనాన్ని నిర్మించామని చెప్పారు. పాఠశాల భవన నిర్మాణానికి సహకరించిన వారి కీర్తి పదికాలాలపాటు నిలిచిఉంటుందని అభినందించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానానికి చేరుకున్నప్పుడే, వారి సహాయానికి అసలైన విలువ వస్తుందని సూచించారు. జిల్లాలో మంచి పాఠశాలగా పేరు తెచ్చుకోవాలని కోరారు. త్వరలో పాఠశాలకు ప్రహరీగోడను నిర్మిస్తామని చెప్పారు. పాఠశాలలో పిల్లలు ఆడుకోవడానికి అవసరమయ్యే క్రీడా సామగ్రి కొనుగోలుకు వ్యక్తిగతంగా రూ.50వేల ఆర్థిక సహాయాన్ని మంత్రి ప్రకటించారు. పాఠశాలలో ముందుకు వచ్చిన అచ్చెంనాయుడును, వ్యాపారవేత్తలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన సుంకరి పాపినాయుడు, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన విఆర్‌టి 77 సంస్థను, వేద యువజన సంఘం ప్రతినిధులను, మంత్రి సత్కరించారు. గ్రామస్తులు రూ.లక్షా,50వేల విలువైన చెక్కును అందజేశారు.

## వ్యవసాయాన్ని లాభసాటి చేస్తాం

### రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**గజపతినగరం** తెలుగు ప్రతినిధి :

వ్యవసాయాన్ని అభివృద్ధి బాట పట్టించి లాభసాటి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక మార్కెట్ యార్డులో సోమవారం ఘనంగా జరిగింది. ఛైర్మన్‌గా పివివి గోపాలరాజు, వైస్ ఛైర్మన్‌గా కోరాడ కృష్ణ, ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ బాధ్యతలను స్వీకరించిన నూతన పాలకవర్గాన్ని అభినందించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ధాన్యం డబ్బులు కేవలం రెండు మూడు గంటల్లోనే ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గత ప్రభుత్వం పెట్టిన ధాన్యం బకాయిలను సైతం తాము చెల్లించామని చెప్పారు. పంటలకు గిట్టుబాటు ధరను అందిస్తున్నామన్నారు. సుమారు 20 ఎకరాల్లో విస్తరించి ఉన్న గజపతినగరం మార్కెట్ యార్డును అభివృద్ధి చేసి, రైతులకు ప్రయోజనం చేకూర్చేలా తీర్చిదిద్దాలని, రైతుకు వెన్నుముకగా నిలబడాలని కోరారు. మాజీ కేంద్రమంత్రి, మాన్సాస్ ఛైర్మన్ పూసపాటి అశోక్‌గజపతిరాజు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ఫలితాలు వస్తాయని అన్నారు. రాజ్యాంగాన్ని, చట్టాన్ని గౌరవిస్తూ విధులను నిర్వహించాలని సూచించారు. చేసిన ప్రమాణాలను నిరంతరం స్మరణలో ఉంచుకోవాలని కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని సూచించారు. ఎఎంసి ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన పివివి గోపాలరాజు మాట్లాడుతూ, జిల్లాలోనే మంచి మార్కెట్ కమిటీగా పేరు తెచ్చుకొనేందుకు కృషి చేస్తానని చెప్పారు. అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకొని, రైతుల బాగుకోసం ప్రయత్నం చేస్తామని అన్నారు.

## జడ్పీ చైర్మన్ ను మర్యాదపూర్వం కలిసిన వేపాడ వైసిపి నాయకులు



**వేపాడ** తెలుగు ప్రతినిధి :

విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావుని ( చిన్న శ్రీను) వేపాడ మండల వైసీపీ శ్రేణులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. వేపాడ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రెటరీగా నియమితులైన దొగ్గ సత్యవంతుడుతో కలిసి మండల వైసీపీ శ్రేణులు జిల్లా పార్టీ అధ్యక్షులుని మర్యాదపూర్వకంగా కలిసి దుశాలులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేపాడ మండల పరిషత్ ఉపాధ్యక్షులు అడపా ఈశ్వరరావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుల్ల మహేష్, మెరపల సత్యనారాయణ, రుద్ర వెంకటరావు, నియోజకవర్గం బిసి అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు సోంపురం సర్పంచ్ మురిపిండి గంగరాజు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకటరావు, పలు గ్రామాల సర్పంచులు, సిహెచ్. బాల బాబు, బోజంకి రామనాయుడు, ఎంపీటీసీలు ఆకుల సత్తిబాబు తొండవరపు వెంకటరమణ, మండల యువత అధ్యక్షులు ఉగ్గిన శ్రీను మండల జెసిఎస్ కన్వీనర్ బి.శ్రీను, వీలుపర్తి మాజీ సర్పంచ్ జి.సత్యం నాయుడు, కేఆర్ పేట మాజీ సర్పంచ్ పైడి బాబు కరకవలస మాజీ సర్పంచ్ దుల్ల అప్పన్న, వైసిపి నాయకులు బొడ్డు శ్రీను,

## పేలుడు పదార్థాల నిల్వ గిడ్డంకి ప్రజాభిప్రాయం అక్కర్లేదా...

**ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతారా అంటున్న గ్రామస్తులు**



**వేపాడ** తెలుగు ప్రతినిధి :

పేలుడు పదార్థాల పేలుళ్లు దాటికి ఇప్పటికే రాష్ట్రంలోనూ అనేకమంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్న విషయాలు ఎప్పటికప్పుడు పత్రికల ద్వారా వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. పైగా జిల్లాకు అనుకొని ఉన్న అనకాపల్లి జిల్లాలో కూడా ఇదే సంఘటన జరిగి నెలకు పైగా కావస్తుంది.అలాంటిది పేలుడు పదార్థాల నిల్వ గిడ్డంగిని గ్రామ సమీపంలో మామిడి తోటలో నిర్మిస్తే అనుమతులు అధికారులు ఎలా ఇస్తారని మండలంలోని చామలాదేవి అగ్రహారం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చామలాదేవి అగ్రహారం రెవిన్యూలో సర్వే నెంబరు 4లో వావిలపాడు గ్రామానికి చెందిన భూ యజమానుల దగ్గర ఏడువాక ఉమా మహేశ్వర రావు అనే వ్యక్తి రెండు ఎకరాలు లీజుకి తీసుకొని బ్లాస్టింగ్ పేలుడు పదార్థాల గిడ్డంగిని నిర్మించి పంచాయతీ తీర్మానంతో పాటు జిల్లా అధికారుల అనుమతులకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసిన వెంటనే గ్రామస్తులు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అంటున్నారు. పేలుడు పదార్థాల గిడ్డంగి నిర్మించే ముందు ప్రజల అభిప్రాయ సేకరణ చేపట్టవలసిన అవసరం అధికారులకు లేదా, రాతి క్వారీలు తవ్వకానికి ఇదే పేలుడు పదార్థాలతో పేలించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజల అభిప్రాయంతో పాటు ఎన్జీవో సంస్థల ధ్రువపత్రాలను కూడా ఇచ్చిన తర్వాతే క్వారీల తవ్వకాలకు అనుమతులు అధికారులు మంజూరు చేస్తారు. కానీ ఏకంగా పేలుడు పదార్థాల గిడ్డంగి అనుమతుల విషయంలో ఎందుకు అభిప్రాయ సేకరణ చేపట్టలేదని దీని వెనక అధికార పార్టీ నాయకుల హస్తం ఉన్నట్లు తెలుస్తుంది. గిడ్డంగి యజమాని కూడా అధికార పార్టీ నాయకులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని అధికారులైనా గ్రామస్తులైనా ఏం చేస్తారని బహిరంగంగా అంటున్నట్లు గ్రామస్తులు అంటున్నారు. ఒకవేళ ఏదైనా జరగరాని సంఘటన జరిగితే అప్పుడు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. గిడ్డంగి నిబంధనలకు ఇచ్చిన ఫిర్యాదులకు అలాగే పత్రికలలో వచ్చిన వార్తలపై స్పందించి వచ్చిన అధికారులు ఏం చేశారన్నది ఎవరికి అంతుపట్ట లేదని గ్రామస్తులు అంటున్నారు. జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు ఇచ్చిన వెంటనే గిడ్డంగిని సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇచ్చారని సంగతి తెలిసినాడే కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశామని అప్పటినుంచి ఫిర్యాదులు చేస్తూనే ఉన్నా పేలుడు పదార్థాల నిల్వ గిడ్డంగికి అనుమతులు ఇవ్వడం చూస్తే ప్రజల ప్రాణాలంటే అధికారులకు లెక్కలేదనే అనిపిస్తుందని

### ముక్కాంలో 25 ఏళ్ల తాగునీటి

## సమస్యకు శాశ్వత పరిష్కారం

**ఎమ్మెల్యే లోకం నాగ మాధవి శంకుస్థాపన**



**డెంకాడ** తెలుగు ప్రతినిధి :

భోగాపురం మండలం ముక్కాం గ్రామంలో మత్స్యకార ప్రజలు 25 సంవత్సరాలుగా తాగునీటి కొరతతో బాధపడుతూ వస్తున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే సంకల్పంతో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి స్పందించారు. గ్రామ ప్రజలకు నికరమైన తాగునీరు అందించేందుకు ఆమె స్వయంగా వివిధ వనరుల నుండి నిధులు సమీకరించి, గ్రామంలోని ఇంటింటికీ తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటుకు సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ 25 ఏళ్లుగా ముక్కాం గ్రామ ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులు నాకు తెలిసే ఉన్నాయి. ప్రజల కష్టాలను తక్షణమే తీర్చాలనే లక్ష్యంతో నిధులు సమీకరించి ఈ పైప్‌లైన్ పనులకు శ్రీకారం చుట్టామని. త్వరగా పనులు పూర్తి చేసి ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లూరి జయంతి వేడుకలు నిర్వహణ పనులు పరిశీలించిన పర్యాటక శాఖ అధికారులు



**పద్మనాభం** తెలుగు ప్రతినిధి :

మండలంలో గల పాండ్రంగి గ్రామంలో ఈనెల నాలుగో తేదీన నిర్వహించనున్న విప్లవ వీరుడు బ్రిటిష్ వారిని గడగడలాడించిన పోరాటయోధుడు శ్రీ అల్లూరి జయంతి వేడుకలు నిర్వహించ నున్నందున ఈ కార్య క్రమం నిర్వహణపై కూటమి ప్రజా ప్రతినిధులతో టూరిజం శాఖ అధికారులు సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం వారు స్థానిక ప్రజాప్రతినితో కలిసి అసంపూర్తిగా ఉన్న పలు భవన నిర్మాణాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల నాలుగో తేదీన నిర్వహించనున్న అల్లూరు జయంతి వేడుకలకు హాజరవుతున్న. ప్రజా ప్రతినిధులకు ఉన్నతాధికారులకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అతిథులకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఏర్పాటు చేయాలని. ప్రస్తుతం వర్షాలు విరివిగా కురవడం వల్ల ఇందుకు తగ్గట్టుగా. సకల ఏర్పాట్లు చేయాలని స్థానిక గ్రామ ప్రజలకు నిర్వాహకులకు టూరిజం శాఖ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కె.రామరాజు, బర్నాల శ్రీనివాసరావు, మహంతి అప్పల నారాయణ, సంతోష్, పి రమణ తదితరులు పాల్గొన్నారు. నేడు పాండ్రంగి గ్రామానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాక. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన్యం వీరుడు. విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఈనెల నాల్గవ తేదీన నిర్వహించినిన్ను నేపథ్యంలో భీమిలి ఎమ్మెల్యే శ్రీనివాసరావు పాండ్రంగి గ్రామంలో పర్యటించనున్నట్లు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కే రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈనెల 5న పద్మనాభం మండల సర్వసభ్య సమావేశం

**పద్మనాభం.** తెలుగు ప్రతినిధి :

ఈనెల 5వ తారీఖు ఉదయం 10:30 గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం విజయ్ కుమార్ ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎంపీపీ కె రాంబాబు అధ్యక్షతన నిర్వహించునున్న ఈ సర్వసభ్య సమావేశంలో ఈ సమావేశానికి విధిగా హాజరు కావాలని కోరుతూ మండలంలో గల 22 పంచాయతీల సర్పంచులకు. 16 మంది ఎంపీటీసీలతో పాటు వివిధ శాఖల అధికారులు కూడా ఆహ్వానాలు పంపించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని ఆయన కోరారు.

# బంగ్లాదేశ్‌లో దారుణం

### ఢాకా యునివర్సిటీలో విద్యార్థుల నిరసన.. భగ్గుమన్న హిందూ సంఘాలు

ఢాకా, జూన్ 30: బంగ్లాదేశ్‌లో హిందువులపై వరుస ఆకృత్యాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా బంగ్లాదేశ్‌లో 21 ఏళ్ల హిందూ మహిళపై లైంగిక దాడి ఘటన సంచలనం కలిగించింది. ఈ ఘటనలో ప్రధాన నిందితుడైన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) నేత ఫజోర్ అలీ సహా మరో ఐదుగురిని అరెస్ట్ చేశారు. వీడియో తీసి సామాజిక మధ్యమాల్లో షేర్ చేసిన మరో ముగ్గురిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారుపోలీసుల వివరాల ప్రకారం.. కుమిల్లా జిల్లాలోని రామ్‌చంద్రాపూర్ పచ్కిట్ట గ్రామానికి చెందిన ఫజోర్ అలీ (38) ఈ నెల 26న రాత్రి 10 గంటల సమయంలో ఒక మహిళ ఇంట్లోకి బలవంతంగా చొరబడ్డాడు. బాధితురాలి భర్త దుబాయ్‌లో ఉద్యోగం చేస్తుండటంతో ఆమె తన పిల్లలతో కలిసి 'హరి సేవ' పండుగ కోసం తండ్రి ఇంటికి వచ్చింది. అయితే బాధితురాలు ఫజోర్ అలీ వద్ద రూ.35 వేలు అప్పుగా తీసుకున్నట్టు తెలుస్తోంది.అప్పు కట్టే సమయం మించిపోవడంతో డబ్బులు వసూలు చేసేందుకు ఫజోర్ అలీ బాధితురాలి ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో సదరు మహిళ ఒంటరిగా ఉండటంతో తలుపు తీయడానికి నిరాకరించింది. ఫజోర్ అలీ బలవంతంగా లోపలికి ప్రవేశించి బాధితురాలిని కొట్టి.. ఆపై వివస్త్రను చేసి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో తొలుత బాధితురాలిపై దాడికి దిగిన గ్రామస్థులు..అసలు విషయం తెలుసుకొని ఫజోర్ అలీని పట్టుకొని దేహశుద్ధి చేశారుఅయితే ఫజో ర్ అలీ వారి నుంచి తప్పించుకుని పారిపోయా డు. మరుసటి రోజు బాధితురాలు తన తండ్రితో కలిసి మురాద్ నగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయగా.. మహిళలు, చిన్నా రుల వేధింపుల నిరోధక చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా పరారీలో ఉన్న ఫజో ర్



అలీని ఆదివారం ఉదయం 5 గంటలకు ఢాకాలోని సయదాబాద్ ప్రాంతంలో ప్రత్యేక బృం దాలు అరెస్టు చేయగా.అతడితో పాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మహిళపై లైంగిక దాడిని నిరసిస్తూ ఢాకా యూనివర్సిటీలో విద్యార్థులు నిరసన వ్యక్తం చేయగా.. బాధితురాలికి న్యాయం జరగాలంటూ హిందూ సంఘాలు రోడ్డెక్కాయి. బంగ్లా ప్రధాని గా షేక్ హసీనా రాజీనామా తర్వాత దేశంలో మ తోన్మాదులకు అడ్డు అదుపు లేకుండా పోతోంది.మిన్నంటిన నిరసనలకాగా హిందూ మహిళపై జరిగిన అమానుష ఘటనపై బంగ్లాదేశ్ వ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవు తోంది. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ ఢాకా యూనివర్సిటీ విద్యార్థులు వీధుల్లోకి వచ్చి భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టారు.

### కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు ఫ్యాన్లు వితరణ



సంతబొమ్మాలి తెలుగు ప్రతినిధి : సంతబొమ్మాలి మండలం వడ్డివాడ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు మెండ.రామినాయుడు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, సంతబొమ్మాలి కు నాలుగు ఫ్యాన్లను అందించారు. పాఠశాల సిబ్బంది ఫ్యాన్లు లేక పిల్లలు ఉక్కపోత తో ఇబ్బంది పడుతున్నారు అని తెలిపిన వెంటనే రామినాడు మాస్టర్ స్పందించి 4 ఫ్యాన్లను బహుకరించడం జరిగింది. పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు రామినాయుడు కి ధన్యవాదములు తెలియజేశారు

### కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై పుస్తకావిష్కరణ చేసిన జిల్లా సీపీఎం నాయకులు



**శ్రీకాకుళం** తెలుగు ప్రతినిధి :

టీడీపీ కూటమి ఏడాది పాలన కార్పొరేట్లకు వరాలు – ప్రజలపై భారాలుగా ఉన్నదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కార్యవర్గ సభ్యులు బి కృష్ణమూర్తి అన్నారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో దారి తప్పుతున్న టిడిపి కూటమి ఏడాది పాలన పై పుస్తకాన్ని సోమవారం సీపీఎం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం వలన ప్రజలకు హామీలు, వాగ్దానాలు, మాటలే మిగిలాయని, కార్పొరేట్లకు కారుచౌకగా భూములు కట్టబెడుతున్నారని, కూటమి ప్రభుత్వం వలన కార్పొరేట్ల సంస్థలు బాగుపడుతున్నారు తప్ప సామాన్య ప్రజలకు ఎటువంటి మేలు జరగడం లేదని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు విమర్శించారు.

## 'నాడు-నేడు' వంటి విప్లవాత్మక కార్యక్రమాలు

### ఇది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుంది

**పాతపట్నం** తెలుగు ప్రతినిధి :

నాణ్యమైన విద్యను అందించడంలో కూటమి ప్రభుత్వం యొక్క నిబద్ధత ప్రశ్నార్థకంగా మారుతోందని వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూటమి ప్రభుత్వం విద్యా రంగంలో సంస్కరణల పేరుతో తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు విద్యా ప్రమాణాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని, ఇది దీర్ఘకాలంలో రాష్ట్ర ప్రగతికి ఆటంకం కలిగిస్తుందని అన్నారు. ఒక బలమైన మరియు సమర్థవంతమైన విద్యావ్యవస్థే ఒక సమాజానికి పునాది అని, దీనిని నిర్లక్ష్యం చేయడం వల్ల భవిష్యత్ తరాలు తీవ్రంగా నష్టం కలుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో అమలు చేయబడిన విద్యా రంగ సంస్కరణలను పూర్తిగా నిర్వీర్యం చేస్తోంది. 'నాడు-నేడు' వంటి విప్లవాత్మక కార్యక్రమాల ద్వారా రాష్ట్ర విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పులను కూటమి ప్రభుత్వం అటకెక్కించి, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోంది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యారంగం సమూలమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. 'నాడు-నేడు' కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. తరగతి గదుల నుంచి మౌలిక సదుపాయాల వరకు అన్నింటినీ ఆధునీకరించి, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో డిజిటల్ తరగతులు, ఆంగ్ల మాధ్యమం వంటి అనేక సంస్కరణలు ప్రవేశపెట్టబడ్డాయి.



అంతేకాకుండా విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించడం ద్వారా వారి ఆరోగ్యం, శారీరక ఎదుగుదలకు ప్రాధాన్యతనిచ్చారు. 'జగనన్న గోరుముద్ద' వంటి పథకాలతో కేవలం విద్యా ప్రమాణాలనే కాకుండా, విద్యార్థుల సమగ్ర వికాసాన్ని దృష్టిలో ఉంచుకున్నారు. ఈ సంస్కరణలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలను గణనీయంగా పెంచి, పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందుబాటులోకి తెచ్చారు. కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ విద్యా సంస్కరణలన్నింటినీ పూర్తిగా పక్కన పెట్టేసింది. 'నాడు-నేడు' వంటి కార్యక్రమాలకు నిధులు నిలిపివేసి, పాఠశాలల అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. పౌష్టిక ఆహార పథకాల అమలులో అలసత్వం ప్రదర్శిస్తూ, పేద విద్యార్థుల ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు తీరని నష్టాన్ని చేకూరుస్తుంది. "జగన్ మోహన్ రెడ్డి విద్యను ఒక ఆయుధంగా భావించి, పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తే, ఈ ప్రభుత్వం ఆ వెలుగులను ఆర్పేస్తోంది,". "నాణ్యమైన విద్యను దూరం చేసి, పేదల పిల్లలను మళ్లీ చదువుకు దూరం చేయాలని ఈ ప్రభుత్వం చూస్తోంది. ఇది అత్యంత దురదృష్టకరం." కూటమి ప్రభుత్వం తన విధానాలను వెంటనే మార్చుకుని, వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన విద్యా సంస్కరణలను కొనసాగించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటం ఆపి, వారికి మెరుగైన విద్యను అందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని లేనిపక్షంలో, విద్యార్థులు, తల్లిదండ్రుల పక్షాన వైయస్సార్‌సీపీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు.

### వెల్ఫేర్ అసిస్టెంట్ల బదిలీలకు

## ముగిసిన కౌన్సెలింగ్



**శ్రీకాకుళం** తెలుగు ప్రతినిధి : జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్లకు సోమవారం బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్‌ను శ్రీకాకుళం అంబేద్కర్ ఆడిటోరియంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూదన్ పర్యవేక్షణలో నిబంధనల మేరకు సజావుగా నిర్వహించారు. ఐదేళ్లు పూర్తి చేసిన ఉద్యోగులకు బదిలీ అవకాశం కల్పించగా, మొదట విభిన్న ప్రతిభావంతులు, స్పౌజ్ కేటగిరీకి చెందినవారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. అభ్యర్థుల నుంచి ఇప్పటికే తీసుకున్న ఆప్షన్లు, ఖాళీల ఆధారంగా సీనియారిటీ పద్ధతిలో ఎంపికలు జరిపారు. మొత్తం 350 మందికి బదిలీల కౌన్సెలింగ్ చేపట్టినట్లు డీడీ తెలిపారు.

### పొందూరులో పోలీసు జాగిలాలతో ముమ్మరంగా తనిఖీలు




**పొందూరు** తెలుగు ప్రతినిధి : ఆముదాలవలస నియోజకవర్గం పొందూరు మండలంలో పలు ప్రాంతాలలో పోలీసు జాగిలాలతో తనిఖీలు నిర్వహించామని ఎస్సై వి.సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల రవాణా, గంజాయి వంటి నిల్వలను పరిశీలించేందుకు ఈ జాగిలాల ద్వారా తనిఖీలను నిర్వహిస్తున్నామని ఎస్సై వివరించారు.ఎవరైనా మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వంటివి రవాణా చేసినట్లు సమాచారం ఉంటే వెంటనే వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రభుత్వానికి ఆదాయం నిల్ - కింజరాపు ఆదాయం ఫుల్ : తిలక్

### అబద్ధాలు చెప్పటంలో చంద్రబాబునే మించిన రామ్మోహన్ నాయుడు

**టెక్కలి** తెలుగు ప్రతినిధి : శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలో టెక్కలి వైస్సార్సీపీ కేంద్ర కార్యలయంలో టెక్కలి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి పేరాడ తిలక్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బాబాయ్, అబ్బాయ్ ఇద్దరు జిల్లా లోని ఉన్న మైనింగ్ మాఫియా కు కేరాఫ్ అడ్రస్ గా మారారు. మన టెక్కలి నియోజకవర్గం లో జరుగుతున్న ఫాలిసింగ్ ఫ్యాక్టరీ లు గాని, గ్రానైట్ క్వారీస్ గాని, గ్రావెల్ క్వారీస్ లో ప్రభుత్వం నకు ఆదాయం తో పని లేకుండా కింజరాపు టాక్స్ తో మైనింగ్ ను మాఫియా గా మార్చి ప్రభుత్వ పర్మిషన్ తో పని లేకుండా కింజరాపు పర్మిషన్ ఉంటే చాలు అనే రకంగా క్వారీస్ నడుస్తున్నాయి అంటే కింజరాపు వారు ఎంత సంపద సృష్టించుకుంటున్నారో ప్రజలు కు తెలియజేయటమే మీడియా ద్వారా ప్రజలుకు నా ముఖ్య ఉద్దేశ్యం అని తిలక్ అన్నారు. టెక్కలి నియోజకవర్గంలో సంతబొమ్మాళి మండలం లో నర్సాపురం, గోవిందా పురం పంచాయతీ, సంతబొమ్మాళి గ్రామం, వెంకటాపురం నందిగాం మండలం తురకల కోట పంచాయతీ లో




టెక్కలి మండలం గూడెం గ్రామంలో కోటబొమ్మాళి మండలంలో అక్కయ్య వలస, జర్జంగి, కొత్తపేట, కోటబొమ్మాళి, శ్రీ జగన్నాథపురం, పొడుగుపాడుదగ్గర వున్నా గ్రావెల్ క్వారీస్ అన్ని కింజరాపు కుటుంబం అక్రమ తవ్వకాలు చేస్తూ అక్రమార్జన తో కొన్ని వేల కోట్లు ప్రభుత్వ ధనాన్ని తన సొంత ఖాతాల్లోకి వేసుకొంటున్నారు. అలాగె అక్రమ ఎటువంటి పర్మిషన్ లేని క్వారీస్ చిన్న సాన, అడ్డుకొండ, కొండతెంబూరు, శౌంఠినూరు, బెజ్జపల్లి కింజరాపు కనుసన్నలలో నడుస్తున్నాయి. వేరే వాళ్ళు క్వారీ లు నడిపిస్తే నెలకు రెండు బ్లాక్ లు ఒకొక్క క్వారీ కి తన ఫాలిషింగ్ ఫ్యాక్టరీ కి " కె " టాక్స్ చెల్లించాలి. అని చెప్పే అన్నింటికి సాక్ష్యాలు తో అంటే ఫోటోలు తో సహా చూపించి విషయాలు అన్ని తిలక్ చెప్పారు. ఒకవేళ నేను చెప్పేదాంట్లో ఏమైనాతియొచ్చు అని తిలక్ అన్నారు. ఈ నియోజకవర్గంలో ఉన్న క్వారీ లు గూర్చి అంటే పర్మిషన్ ఉన్నవి ఎన్ని క్వారీ లు, నడుస్తున్న వి ఎన్ని, అలాగే ఎవెరెవరు ఎన్ని బ్లాక్ లు అమ్మకాలు, కొనుగోలు జరుగుతున్నాయి

### మురికి కాలువను తలపించేలా

## పొన్నాడ గ్రామ దళిత వాడలు

**పొన్నాడ** తెలుగు ప్రతినిధి :



ఎచ్చెర్ల నియోజకవర్గం, ఎచ్చెర్ల మండలం, పొన్నాడ గ్రామంలో దళిత కాలనీలో గత పది సంవత్సరాలనుండి సరైన రోడ్డు లేక, వర్షపు నీరు, వాడకం నీరు బయటికి వెళ్లక నానా అవస్థలుపడుతున్నారు. దళిత వాడల్లో నివసిస్తునటువంటి చాలా మందికి, మలేరియా, డెంగు, బోధ కాలు వంటి రోగాలు బారిన పడుతున్నారు, అయినా నిమ్మకు నీరెత్తినట్టు సోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎన్నోసార్లు కలెక్టర్ గ్రీవెన్స్ లో మరియు చశివాలయం లో పిర్యాదు చేసిన, పట్టించుకోని అధికారులు, వెళ్లి అడిగినరోజు రేపే చేస్తామని కళ్ళబోళ్ళు మాటలు చెప్పటం తరువాత మాకెందుకులే వాళ్ళే ఎలాగో చస్తారు అనే చంద్రం లో ఉన్నారు, ఎందుకుంటే దళితులు గట్టిగా అడగలేరు, ఏమి చెయ్యలేరు, ఎప్పుడు సమస్య క్లియర్ చేస్తే అప్పటివరకు వాళ్లే ఎలాగోలా చస్తారులే అని ప్రభుత్వ అధికారులకు నమ్మకం, ఎన్ని సార్లు మొరపెట్టుకున్న ప్రయోజనం లేదని రోగాలుతో జీవితాన్ని కొనసాగిస్తున్నారు. కలెక్టర్ కి పిర్యాదు చేసిన సమస్య క్లియర్ కాలేదు అంటే ఇంకా మా జీవితాలు ఇంతేనని ఎవరింట్లో వారు రోగాలుతో మగ్గిపోతున్నారు.

### తిడ్డిమిలో ఘనంగా శ్రీ వారాహి దేవి ఉత్సవాలు



**పాతపట్నం** తెలుగు ప్రతినిధి : పాతపట్నం మండలం తిడ్డిమి గ్రామం బీసీ కాలనీలో వెలసియున్న శ్రీ శ్రీ శ్రీ వారాహి దేవి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఆ గ్రామంలో తొలిసారిగా జరుపుకుంటున్న ఈ పండుగలు. తొమ్మిది రోజులు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. కోరిన కోర్కెలను తీర్చే వారాహి దేవతగా స్థానిక భక్తులు బావిస్తూ జరుపుకునే పండుగ ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నాలుగవ రోజు గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు కుంకుమ అర్చనలు చేశారు.

### జూలై 1న విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పాతపట్నం** తెలుగు ప్రతినిధి :పాతపట్నం మండల పరిధిలోని జూలై 1 వ తేదీన మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని టెక్కలి డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శంకరరావు తెలిపారు. ఆర్ డి ఎస్ ఎస్ ప్రాజెక్టులో భాగంగా ఉదయ%శీ% 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పాతపట్నం మండలం తిడ్డిమి, సవర తిడ్డిమి,చిన్నపద్మాపురం గ్రామాలలో విద్యుత్ సరఫరాకి అంతరాయం కలుగునని డిఈఈ జి.శంకరరావు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

### ప్రజా దర్బార్ లో పాల్గొన్న కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు



**పాతపట్నం** తెలుగు ప్రతినిధి :

పాతపట్నం నియోజకవర్గం ఎల్ ఎన్ పేట మండల ఎంపీడీవో కార్యాలయంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మరియు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### మెలియాపుట్టిలో మహిళ మెడలో బంగారం గొలుసు చోరీ



**సంతబొమ్మాలి** తెలుగు ప్రతినిధి :

మెలియాపుట్టి మండలంలో మహిళ మెడలో బంగారం గొలుసు చోరీ అయిన ఘటనలో కేసు నమోదు చేశామని ఎస్సై రమేష్ బాబు తెలిపారు. ఆదివారం సాయంత్రం శేఖరాపురం గ్రామానికి చెందిన నక్క శకుంతలమ్మ పొలం పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగాద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు ఆమె మెడలో బంగారం గొలుసు చోరీ చేశారు. ఆమె వెంటనే పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మెలియాపుట్టి ఎస్సై రమేష్ బాబు అన్నారు.

## నారా లోకేష్ బాబు కలిసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం తెలుగు ప్రతినిధి : మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర విద్యాశాఖ, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ని కలిసి పాతపట్నం నియోజకవర్గం పలు సమస్యలపై వివరించిన పాతపట్నం నియోజవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు. నారా లోకేష్ బాబు స్పందిస్తూ నియోజవర్గంలో అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే వచ్చే నెలలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన చేయుటకై విచ్చేస్తానని తెలియజేశారు.

# ఉత్తరాది అతలాకుతలం



న్యూఢిల్లీ, జూన్ 30: ఉత్తర భారతదేశాన్ని వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఉత్తర, ఈశాన్య భారతంలో భారీ వానలు పడుతున్నాయి. ఎడతెరిపి లేని వానల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్, ఉత్తరా ఖండ్‌ను వర్షాలు కుదిపేస్తున్నాయి. భారీ వర్షాలకు వరద పోటెత్తడంతో హిమాచల్ ప్రదేశ్‌లోని 10 జిల్లాలకు వాతావరణ విభాగం వరద హెచ్చరికలు జారీ చేసిందిభారీ వర్షాలకు శిమ్లాలో ఐదంతస్థుల భవనం కుప్పకూలింది. అయితే ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా భవనం నుంచి ప్రజలను ఖాళీ చేయించడంతో ప్రాణనష్టం తప్పినట్టయింది. సమీపంలోని మరి న్ని భవనాలకు కూడా ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. హిమాచల్‌లో గత 24 గంటల్లో భారీ వర్షాలకు ముగ్గురు మృతి చెందారురాష్ట్ర వ్యాప్తంగా 129 రహదారులు మూతపడగా.. మండీ, సిర్మౌర్ జిల్లాల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. సోలన్‌లో ఒక వంతెన కొట్టుకుపోయింది. ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభం నుంచి రాష్ట్రంలో 20 మంది మృతి చెందినట్టు అధికారులు తెలిపారుఇక భారీ వర్షాల నేపథ్యంలో ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, జార?ండ్ రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ జారీ అయింది. ఈశాన్య రాష్ట్రాల్లో జూలై 2 నుంచి 5 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది.పంజాబ్, హర్యానాలోనూ..పంజాబ్, హర్యానాలోనూ వానలు దంచికొడుతున్నాయి. గత 24 గంటల్లో ఛండీగర్‌లో 70.5 మిమీ టర్ల వర్షపాతం నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. పంజాబ్‌లోని లుధియానా, పటియాలా, పఠాన్‌కోట్, బతిండా, మొహలీ, గురుదా స్పూర్‌లోనూ భారీ వర్షాలు పడుతున్నాయిఇక హర్యానాలోని య మునానగర్, హిసర్, అంబాలా రోహ్‌తక్, భివానీ, సి స్సా, పంచకుల ప్రాంతాల్లో మెరుపులతో కూడిన వా నలు దంచికొట్టాయి. ఒడిశాలో భారీ వర్షాలతో వరద పోటెత్తుతుంది. బాలేశ్వర్, మయూర్భంజ్ జిల్లాలో సువర్ణ రేఖ, జలక, బుదాబిలంగా నదులు ప్రమాదకర స్థాయి దాటి ప్రవహిస్తున్నాయిఉత్తరాఖండ్‌లో కుంభవృష్టి..నిలిచిపోయిన చార్‌ధామ్ యాత్ర సోమవారం పునఃప్రారంభమైంది. 24 గంటల నిషేధాన్ని ఎత్తేసినట్టు అధికారులు ప్రకటించారు. ఇక ఉత్తర్‌కాశీ జిల్లాలో కుంభవృష్టితో యమునోత్రి జాతీయ రహదారిలోని సిలాయ్ బైండ్ లో ఆదివారం కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో నిర్మాణంలో ఉన్న ఒక భవనం కుప్పకూలింది. ఈ సంఘటనలో ఇద్దరు భవన కార్మికులు మృతి చెందగా.. ఏడుగురు గల్లంతయ్యారు. యమునోత్రి రహదారికి మరమ్మత్తులు చేపట్టినట్టు తెలిపారు.

### సుపరిపాలనలో తొలి
## అడుగు శిక్షణ తరగతులు సమావేశం
### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి




నరసన్నపేట తెలుగు ప్రతినిధి : సుపరిపాలనలో తొలి అడుగు శిక్షణ తరగతులను నరసన్నపేట, పోలాకి మండలాల ముఖ్య నాయకులకు పలు సూచనలు చేసి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తొలి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంగా చేసిన కార్యక్రమాలు రానున్న నాలుగు సంవత్సరాలలో కూటమి ప్రభుత్వం చేయనున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం పూర్తిగా నాశనమయిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెట్టి ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్నామని కూటమి ప్రభుత్వం చేయనున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మరియు కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, శిమ్మ చంద్రశేఖర్, జామి వెంకటరావు, భైరి భాస్, ముఖ్య నాయకులు, కార్యకర్తలుప క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, రాష్ట్ర జిల్లా, మండల అనుబంధ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే నా అజెండా - ప్రజల మేలు కోసం నిరంతరం కృషి - ఎమ్మెల్యే లోకం




నెల్లిమర్ల తెలుగు ప్రతినిధి : నెల్లిమర్ల నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి హాజరై, ప్రజల సమస్యలు, పరిష్కార మార్గాలు మరియు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై విశ్లేషణాత్మకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా లోకం మాధవి మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాలే తనకు ముఖ్యమని, కేవలం కేటాయించిన నిధులతో కాదు, అదనపు నిధులను ప్రభుత్వం నుంచి తీసుకురావడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి పట్ల తన కట్టుబాటు కారణంగానే వీఎంఆర్‌డీఏ ద్వారా నెల్లిమర్ల నగర పంచాయతీ అభివృద్ధి కోసం రూ.2 కోట్ల నిధులు మంజూరు కావడం జరిగింది.రిఅభివృద్ధికి అడ్డుపడే శబ్దాల మీద దృష్టి పెట్టకుండా, ప్రజల కోసం నిజమైన పాలనను అందించాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. ప్రతి కుటుంబంలో నూతన ఆశను నింపే మార్గంలో అడుగులు వేస్తున్నా, రాజకీయ విభేదాలు కాదు %-% ప్రజల అభివృద్ధి ముఖ్యం అన్నదే తన నమ్మకమని తెలియజేశారు. మనమంతా కలసి పనిచేసినప్పుడే నెల్లిమర్ల నియోజకవర్గం మరింత ముందుకు వెళ్లగలదని లోకం మాధవి పిలుపునిచ్చారు. అభివృద్ధికి తోడుగా ప్రజల మద్దతు, భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు.



## మా సాగు భూమికి హక్కు పత్రాలు ఇవ్వండి



**హిరమండలం** తెలుగు ప్రతినిధి :మా సాగు భూమికి అక్కుపత్రాలు ఇవ్వాలని మర్రిగూడ పంచాయితీ లోని జీలకర్ర గిరిజనులు కోరారు. సోమవారం ఆ గ్రామానికి చెందిన కుంబిరిక అప్పన్న, అతని కుమారుడు రమేష్ లు తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా జీలకర్ర కూడా గిరిజన గ్రామంలో 232- 233 సర్వే నెంబర్లలో సుమారు రెండు ఎకరాల 98 సెంట్లు సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని, దానికి హక్కు పత్రాలు ఇవ్వాలంటూ గత పొంది సంవత్సరములుగా రెవిన్యూ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చుకుంటూ వస్తున్నామని, ఇటీవల జరిగిన ఈ సర్వేలో కూడా అధికారులకు ఫిర్యాదులు చేశామన్నారు. ఈ భూమి డి పట్టాగా నమోదయి ఉందని మేము గిరిజనులమని దాని మీదే ఆధారపడి జీవిస్తున్నామని అయినా అధికారులకు ప్రస్తుతం మా సాగులోనే ఉందని చెప్పినప్పటికీ వారికి జాలి కలగడం ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే భూమిపై మా పక్క గ్రామానికి చెందిన బీసీ కులస్తుడు అధికారులకు లోబడుచుకొని తప్పుడు దృపత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు అన్నారు. దీనిపై కూడా అధికారులకు ఫిర్యాదు చేశామని పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహిస్తామని చెప్పి నోటీసులు ఇచ్చి ఇప్పటివరకు ఎలాంటి దర్యాప్తు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బీసీ కులానికి చెందిన వ్యక్తి మాపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడని ఈ విషయాన్ని కూడా రెవిన్యూ అధికారులు చెప్పినప్పటికీ ఎలాంటి చనడం లేదని మేము బీద గిరిజనులమని అన్నారు. అధికారులు స్పందించి సరైన దర్యాప్తు జరిపి గిరిజనులమైన మాకు న్యాయం చేయాలని ప్రార్థిస్తున్నామన్నారు.

### శుభలయ లో పూడిక తీత
## చేపట్టిన పంచాయితీ సిబ్బంది



హీరమండలం తెలుగు ప్రతినిధి : శుభలయలో పూడికితీత పనులు సోమవారం మేజర్ పంచాయితీ హిరమండలం పంచాయతీ పారిశుధ్య కార్మికులు చేపట్టారు. చాలా కాలువల్లో చెత్త చెదారం నీరు ప్రవాహానికి అడ్డంగిగా మారి, మురికి నీరుగా తయారై దోమలు నిలయాలుగా మారుతున్నాయన్న ఫిర్యాదులకు స్పందించి ఈ పూడిక తీత పనులు చేపట్టారు.

## ఏపీ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘం

**సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బొంది కాశి విశ్వనాథం ఎన్నిక**



పరవాడ తెలుగు ప్రతినిధి : అనకాపల్లి కేంద్రం విజయ రెసిడెన్సి హోటల్లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుదుటి అర్జున్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు, ఇతర నాయకులు హాజరై జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గా బొంది కాశీ విశ్వనాథం ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నడికుదుటి అర్జున్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు మాట్లాడుతూ సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి పని చేయాలని మత్స్యకారుల కులాలను ఐక్యతం చేయాలని మత్స్యకారులకు ప్రభుత్వాలు అందిస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు మత్స్యకారులకు అందేటట్టు నూతన సభ్యులు పాటుపడాలని మత్స్యకార సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార రాష్ట్ర సంఘం అధ్యక్షులు నడికుదుటి అర్జున్, ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి, చింతకాయల ముత్యాలు, రాష్ట్ర మత్స్యకార నాయకులు, మల్లేటి రాంబాబు, సాయి బలరాం, రమణ, చేపల మసేను, చోడిపల్లి దేముడు, చింతకాయల అమ్మోరు,రావు, ఒలిశెట్టి అప్పలరాజు, మొదలగు మత్స్యకార సంక్షేమ సంఘం అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కుల పెద్దలు తదితర మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ కు అధికారులు హాజరుకావాలి



**హిరమండలం** తెలుగు ప్రతినిధి : స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారము జరుగుతున్న ఫిర్యాదుల విభాగముకు అందరు మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తాసిల్దార్ హను మంతరావు ఎంపీడీవో కాళీ ప్రసాద్ రావులు అన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదులు విభాగాన్ని నిర్వహించారు అలాగే జిల్లా కేంద్రం ఫిర్యాదుల విభాగంలో జిల్లా అధికారుల ఆధ్వర్యంలోజరుగుతున్న టెలికాన్ఫెరెన్స్ అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు. అందుకే మండల స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గోవిందరావు, ఎం ఈఓ రాంబాబు, హౌసింగ్ ఏఈ మాధవరావు అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీబాయి పలువురు అధికారులు ఉన్నారు.

## నక్కపల్లిలో రైతులతో హెూం మంత్రి అనిత సమావేశం




నక్కపల్లి తెలుగు ప్రతినిధి :నక్కపల్లి హెూం మంత్రి క్యాంప్ కార్యాలయంలో నక్కపల్లి మండలానికి చెందిన అమలాపురం, కాగిత, వేంపాడు, డి.ఎల్.పురం, నెల్లిపూడి గ్రామాల రైతులు, మత్స్యకారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులతో అనేక అంశాలపై మంత్రి అనిత చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ "రైతులు దేశానికి వెన్నెముక అని, వారి శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు. నేను ఎల్లప్పుడూ పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఆలోచిస్తున్నానని చెప్పారు. 2014 నుండి 2019 వరకు టిడిపి ప్రభుత్వం కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేసామన్నారు. అప్పట్లో 4 వేల ఎకరాల భూమిని అభివృద్ధి కోసం సమీకరించాం అని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి అంతరాయం కలిగిందని, ఇప్పుడు సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.సీఎం చంద్రబాబు నక్కపల్లి స్టీల్ ప్లాంట్ ప్రాజెక్టును ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నట్టు తెలియజేశారు. స్టీల్ ప్లాంట్ ద్వారా ఉపాధి అవకాశాలు, ఆర్థికాభివృద్ధి జరుగుతుందన్నారు. అమరావతిలో రైతులు 33 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం సమర్పించిన త్యాగం అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ప్రభుత్వం కాగిత, ఉద్ధండపురం గ్రామాల్లో టౌన్ షిప్‌ల నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, ప్రజల అమోదం తరువాతే భూములు తీసుకునే ప్రక్రియ కొనసాగుతుందనీ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యం

### ఎమ్మెల్యే జన్మదిన
## వేడుకలను ఘనముగా నిర్వహిద్దాం



హిరమండలం తెలుగు ప్రతినిధి :పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఎంజీఆర్ వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తీర్మానించుకున్నారు. సోమవారం ఈ మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దిల్లేశ్వరరావు ఎంపీపీ ప్రతినిధి తిరుపతి రావు, జడ్పిటిసి బుచ్చిబాబు ఉపాధ్యక్షులు షావుకారి గోవిందరావు మరియు పలువురు టిడిపి కార్యకర్తల తో సమావేశమై ఎంజీఆర్ వేడుకలు చేయవలసిన కార్యక్రమాలపై ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసుకున్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు స్థానిక బ్యారేజ్ సెంటర్ నుంచి బయలుదేరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు, ఆసుపత్రిలోనూ పలువురు రోగులకు, పలువురు పేదలకు పలు కార్యక్రమాలు నిర్వహించి అనంతరము పాతపట్నంలోని శాసనస భ్యుల వారి కార్యాలయమునకు వెళ్లాలని నిర్ణయిం చుకున్నారు. అలాగే వాడవాడలా పండగ వాతావరణం గుర్తుకు తెచ్చుకుంటూ ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీధర్, ఎంపీటీసీ శంకర్రావు, సర్పంచ్ గణపతి, కోటేశ్వరరావు, నెయ్యిల రామారావు, సింహాచలం, తవిటయ్య, సాయి కృష్ణ పట్నాయక్, సాయి శ్రీనివాసరావు, పలువురు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.


# డంపింగ్ యార్డ్ తరలించాలి ..

**కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన జేపీసీ కమిటీ సభ్యులు )**



పెద గంట్యాడ తెలుగు ప్రతినిధి : జీవీఎంసీ 76వ వార్డు గంగవరం పోర్ట్ రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డు ను తక్షణమే తరలించాలి అంటూ కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జేఏసీ కమిటీ సభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ డంపింగ్ యార్డ్ అనుకుని 16 గ్రామాల ప్రజలు నివాసముంటున్నారని అన్నారు. ఈ డంపింగ్ యార్డు వలన రోగాల బారిన పడుతున్నారని వివరించారు. గంగవరం పోర్టు వలన వస్తున్న కాలుష్యం మరింత తలనొప్పిగా మారుతుందని అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో రంభా నారాయణ మూర్తి, రాంబాబు, సత్య నారాయణ, గోవింద రావు,

## ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు




వేపగుంట, తెలుగు ప్రతినిధి : గ్రేటర్ విశాఖ 95 వార్డు చింతల అగ్రహారం కాలనీ లో గల శ్రీ గోపాలకృష్ణ దేవాలయంలో జగన్నాథ ఉత్సవాలు పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నారుల ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భగవద్గీత శ్లోకాలు పఠనం, నృత్యాలు, వివిధ వేషధారణలు అబ్బుర పరిచాయి. అంతకు ముందు ఆలయ అర్చకులు ఎ ఎస్ ఎన్ మూర్తి, వేద పండితులు చే వరాహ అవతారం లో దర్శనమిచ్చిన జగన్నాథ స్వామి ప్రత్యేక పూజలు అష్టోత్తర పూజ చేశారు. ఆలయ ధర్మకర్త ఆళ్ళ తాతారావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కెప్టెన్ కూల్' ట్రేడ్ మార్క్ కోసం ధోనీ దరఖాస్తు.. ఆమోదం తెలిపిన రిజిస్ట్రీ

టీమ్ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ అనగానే మనకు గుర్తొచ్చేది 'కెప్టెన్ కూల్' ట్యాగ్ లైన్. సారథిగా భారత్‌కు మూడు ఐసీసీ టైటిళ్లతోపాటు మరెన్నో అపురూప విజయాలు అందించిన ధోనీ మైదానంలో ఎప్పుడూ కూల్‌గా ఉండేవాడు. తీవ్రమైన ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఉంటూ సరైన నిర్ణయాలు తీసుకునేవాడు. అందుకే ఫ్యాన్స్ అతడిని ముద్దుగా 'కెప్టెన్ కూల్' అని పిలుస్తారు. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆ నిక్‌నేమ్‌పై హక్కులు పొందేందుకు ట్రేడ్ మార్క్ దరఖాస్తు చేసుకున్నాడు. దీనిని స్పోర్ట్స్ ట్రైనింగ్, కోచింగ్ సర్వీస్, ట్రైనింగ్ సెంటర్ల కోసం వినియోగించనున్నారు. ట్రేడ్ మార్క్స్ రిజిస్ట్రీ పోర్టల్ ప్రకారం ధోనీ దరఖాస్తుకు ఇప్పటికే ఆమోదం లభించింది. 2025 జూన్ 16న ప్రచురితమైన అధికారిక ట్రేడ్‌మార్క్ జర్నల్‌లో ఇది వచ్చింది. ఆమోదం తెలిపిన నాటి నుంచి 120 రోజుల్లోపు ఏదైనా థర్డ్‌పార్టీ నుంచి అభ్యంతరాలు రాకుంటే ట్రేడ్ మార్క్ మంజూరు చేస్తారు.అనేక ప్రయత్నాల తర్వాత చట్టపరంగా ట్రేడ్‌మార్క్ పొందడం పట్ల ధోనీ న్యాయవాది మాన్సి అగర్వాల్ హర్షం వ్యక్తం చేశారు. 'ఈ ట్రేడ్ మార్క్ కోసం అనేక అడ్డంకులు ఎదురయ్యాయి. మొదటగా ట్రేడ్ మార్క్ కోసం దరఖాస్తు చేసినప్పుడు రిజిస్ట్రీ ట్రేడ్ మార్క్ చట్టంలోని సెక్షన్ 11 (1) కింద అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పటికే రికార్డులో ఇలాంటి పదం ఉన్నందున ప్రజలు గందరగోళానికి గురయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడింది. కానీ, కెప్టెన్ కూల్ అనే ట్యాగ్‌లైన్‌తో ధోనీకి ప్రత్యేకమైన అనుబంధం ఉందని రిజిస్ట్రీ ఎదుట వాదించాం. ఈ ముద్దుపేరును అనేక సంవత్సరాలుగా ధోనీ అభిమానులు, మీడియా విపరీతంగా వాడుతోందని రిజిస్ట్రీ దృష్టికి తీసుకెళ్లాం. కెప్టెన్ కూల్ అనే ట్యాగ్ లైన్ ధోనీకి మారుపేరుగా మారిపోయింది. ఇది కేవలం క్రీడలు, ఎంటర్‌టైన్‌మెంట్ సేవలకు మాత్రమే వినియోగిస్తాం. దీంతో గందరగోళానికి అయ్యే అవకాశం లేదని వాదనలు వినిపించాం' అని మాన్సి అగర్వాల్ తెలిపారు. ధోనీ తరఫు న్యాయవాది వాదనలతో ట్రేడ్ మార్క్ రిజిస్ట్రీ అంగీకరించింది. ఈ నిక్‌నేమ్ కేవలం ఆకర్షణీయమైన ట్యాగ్ మాత్రమే కాదని, ధోనీ వ్యాపార బ్రాండింగ్‌లో కీలకపాత్ర పోషిస్తుందని అభిప్రాయపడింది.





## బుమ్రాను అయిదు టెస్ట్ మ్యాచ్‌లూ ఆడించాలి: ఏబీ డివిలియర్స్

భారత జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా ఆ టీమ్‌తో అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. లీడ్స్ వేదికగా ఇప్పటికే మొదటి టెస్ట్ మ్యాచ్ ముగిసింది. తొలి మ్యాచ్‌లో భారత జట్టు ఓటమి చవిచూసింది. రెండో టెస్ట్ మ్యాచ్ జులై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్లో ఎలాగైనా గెలవాలని టీమ్ఇండియా చూస్తోంది. అయితే వర్క్‌లోడ్ నేపథ్యంలో జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌లో కేవలం మూడు మ్యాచ్‌లకు మాత్రమే అందుబాటులో ఉండనున్నాడు. టీమ్ఇండియా తీసుకున్న ఈ నిర్ణయంపై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ ( స్పందించాడు.'జస్ప్రిత్ బుమ్రా ఫార్మాట్లకు అతీతంగా ప్రపంచంలోనే అద్భుతమైన బౌలర్. అతన్ని కేవలం మూడు మ్యాచుల్లోనే ఆడించనుండటం సరైన నిర్ణయం కాదు. టెస్ట్ క్రికెట్ అత్యున్నతమైంది. అందుకే బుమ్రాను ఈ సిరీస్‌లోని మొత్తం అయిదు టెస్టు మ్యాచుల్లో ఆడించాలి. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా అతడికి విశ్రాంతి ఇవ్వాలనుకుంటే.. అంతగా ప్రాముఖ్యం లేని టీ20, వన్డేల్లో ఆడించొద్దు' అని ఏబీ డివిలియర్స్ ఓ యూట్యూబ్ ఛానల్‌తో అన్నాడు. అలాగే తాను దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా ఉన్నప్పుడు బౌలర్ డేల్ స్టెయిన్ (%ఋఝశ్రీవ హ్‌వఎఅ%) వర్క్‌లోడ్ విషయంలో అనుసరించిన వ్యూహాలను పంచుకున్నాడు. 'మేం డేల్ స్టెయిన్ వర్క్‌లోడ్ నేపథ్యంలో అతన్ని ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, భారత్ వంటి ముఖ్యమైన జట్లతో జరిగే టెస్ట్ సిరీస్‌ల్లోనే ఆడించేవాళ్లం. అంతగా ప్రాముఖ్యం లేని టీ 20, వన్డే మ్యాచ్‌ల్లో అతడికి విశ్రాంతి ఇచ్చేవాళ్లం. అయితే టీమ్ఇండియా యాజమాన్యం బుమ్రాకు టెస్ట్ మ్యాచుల్లో విశ్రాంతినిస్తోంది. వైద్యుడు .. బుమ్రాను అయిదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడొద్దని సూచించి ఉంటాడేమో. అదే నిజమైతే దాన్ని మనం గౌరవించాలి. భారత జట్టు బుమ్రా సేవల్ని.. సమర్థంగా, జాగ్రత్తగా వినియోగించుకోవాలి' అని డివిలియర్స్ వివరించాడు.



### ఇంగ్లాండ్‌తో రెండో టెస్టు..

## బుమ్రా అందుబాటులోనే..: అసిస్టెంట్ కోచ్

ఇంగ్లాండ్, భారత్ మధ్య జులై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా రెండో టెస్టు మొదలనుంది. ఈ మ్యాచ్ సెలక న్‌కు బుమ్రా అందుబాటులో ఉంటాడని టీమ్ఇండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే తెలిపాడు. ఫిట్‌నెస్ సమస్యల దృష్ట్యా ఈ ఐదు టెస్టుల సిరీస్‌లో బుమ్రా మూడింటిలో మాత్రమే ఆడించాలని టీమ్‌మేనేజ్‌మెంట్ ముందే నిర్ణయించిన సంగతి తెలిసిందే. తొలి టెస్టులో టీమ్ఇండియా ఓటమిపాలై 0-1తో సిరీస్‌లో వెనుకబడింది. రెండో మ్యాచ్‌లో బుమ్రా ఆడకపోతే భారత్‌కు అది గట్టిదెబ్బే'బుమ్రా కచ్చితంగా రెండో టెస్టుకు అందుబాటులో ఉంటాడు. అతను ఐదు మ్యాచ్‌ల్లో మూడే ఆడతాడని మనందరికి ముందు నుంచే తెలుసు. గత మ్యాచ్ తర్వాత కోలుకోవడానికి అతడికి ఎనిమిది రోజుల సమయం లభించింది. కానీ.. పరిస్థితులు, పనిభారాన్ని దృష్టిలో తదుపరి నాలుగు మ్యాచ్‌ల్లో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై ఆలోచిస్తున్నాం. ఈ విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ా ఇతర ఆటగాళ్ల పనిభారంపై కూడా దృష్టిపెట్టాం. సాంకేతికంగా టెక్నికల్‌గా బుమ్రా మ్యాచ్ సెలక్షన్‌కు అందుబాటులో ఉన్నాడు. ఈ టెస్ట్‌లో బుమ్రాను ఆడించడం వల్ల లాభం జరుగుందని భావిస్తే చివరి నిమిషంలో మేము ఆ నిర్ణయం తీసుకుంటాం. వాతావరణం, పిచ్ ఎలా స్పందిస్తుందనే దానిపై అది ఆధారపడి ఉంటుంది' అని ర్యాన్ టెన్ డస్కాటే పేర్కొన్నాడు. అంతేకాకుండా బర్మింగ్‌హామ్ టెస్టులో భారత్ ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశముందన్నాడుతుది జట్టును ప్రకటించిన ఇంగ్లాండ్ఇక, భారత్‌తో రెండో టెస్టు కోసం ఇంగ్లాండ్ తమ తుది జట్టును ప్రకటించింది. తొలి టెస్టులో ఆడిన జట్టునే యథావిధిగా కొనసాగించింది. జోఫ్రా ఆర్చర్‌ను తీసుకుంటారని ప్రచారం జరిగినా అతడికి ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం కల్పించల ేదు.ఇంగ్లాండ్ తుది జట్టు: జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జేమీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్ , జోష్ టంగ్, షోయబ్ బషీర్.



## ముంబయి ఇండియన్స్ న్యూయార్క్‌పై.. టెక్సాస్ సూపర్ కింగ్స్‌దే విజయం

మేజర్ లీగ్ క్రికెట్ 2025లో భాగంగా డాలస్ వేదికగా ముంబయి ఇండియన్స్ న్యూయార్క్‌టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్ 39 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఈ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 223 పరుగులు చేసింది. డుప్లెసిస్ (%ఖీుట ఎబ్రాశ్రీవంంఱం%) (103) సెంచరీ సాధించాడు. డోనోవన్ ఫెరీరా 53 పరుగులు చేశాడు. న్యూయార్క్ బౌలర్లలో రుషిల్ ఉగార్కర్, జార్జ్ లిండే చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. తర్వాత 224 పరుగుల విజయ లక్ష్యంతో ఛేదన ప్రారంభించిన న్యూయార్క్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి కేవలం 184 పరుగులు మాత్రమే చేయగలిగింది. బ్యాటర్లలో పొలార్డ్ 70, క్వింటన్ డికాక్ 35 రన్స్ సాధించారు. టెక్సాస్ బౌలర్లలో అకీల్ హెుసేన్ 3, నాంద్రే బర్గర్ మార్కస్ స్టాయినిస్ చెరో రెండు వికెట్లు తీశారు. అకీల్ హెుసేన్.. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ విజయంతో టెక్సాస్ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. ఆ టీమ్ వరుసగా మూడుసార్లు ఈ ఫీట్ సాధించింది.

## నేను మళ్లీ ఆడగలనా



లండన్: "నేను మళ్లీ ఆడగలనా?".. 2022లో కారు ప్రమాదంలో కొద్దిలో ప్రాణాలతో బయటపడి ఆసుపత్రిలో చేరిన తర్వాత స్టార్ వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్.. అడిగిన ప్రశ్న ఇది. ఈ విషయాన్ని అతడికి చికిత్స అందించిన ప్రముఖ వైద్యుడు దిన్షా పార్దీవాలా వెల్లడించారు. "పంత్‌ను ఆసుపత్రికి తీసుకొచ్చినప్పుడు అతడికి కుడి మోకాలి భాగం పక్కకు తొలగిందని గుర్తించాం. కుడి చీలమండకు కూడా బలమైన గాయమైంది. ఇక చాలా ప్రదేశాల్లో గాయాలు అయ్యాయి. చర్మం చీరుకుపోయింది. కారులోంచి బలంగా బయటకు లాగడంతో గాజు ముక్కలు అతడి శరీరంలోకి గుచ్చుకుపోయాయి. ముఖ్యంగా వెన్ను భాగంలో ఇలాంటి గాయాలు ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితిలో వచ్చిన పంత్.. 'నేను తిరిగి ఆడగలనా' అని ప్రశ్నించాడు" అని పార్దీవాలా గుర్తు చేసుకున్నారు. ఘోరమైన రోడ్డు ప్రమాదమే అయినా పంత్‌కు కొన్ని కీలక భాగాల్లో తీవ్రమైన గాయాలు కాకపోవడమే అతడిని కాపాడిందని ఆయన తెలిపారు. "సాధారణంగా ఇలాంటి ప్రమాదాల్లో కారు బోల్తా పడి మంటలకు ఆహుతి అవుతుంది. ప్రయాణించేవాళ్లు చనిపోయే అవకాశాలే ఎక్కువగా ఉంటాయి. బతికినా కాళ్లు, చేతులు కోల్పోతారు. పంత్ అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డాడు. రక్తనాళాలు పెద్దగా దెబ్బ తినకపోవడంతో ప్రధాన అవయవాలకు ఇబ్బంది కాలేదు. మోకాలికే బాగా గాయమైంది. చర్మం చీరుకుపోవడంతో కదలడానికి చాలా కష్టపడ్డాడు. అతడు కోలుకోవడానికి అంత సమయం పట్టడానికి కారణం అదే. పళ్లు తోముకోవడానికి కూడా పంత్ చాలా ఇబ్బంది ఎదుర్కొన్నాడు" అని పార్దీవాలా తెలిపారు. పంత్ మోకాలికి క్లిష్టమైన శస్త్ర చికిత్స చేసి వైద్యులు నాలుగు లిగ్మంట్లను పునరుద్ధరించారు. రెండేళ్ల విరామం తర్వాత తిరిగి అతడు మైదానంలోకి అడుగుపెట్టాడు.

## భారత స్పిన్నర్ డ్రీమ్ టీమ్.. కోహ్లీ, రోహిత్‌కు దక్కని చోటు






: ఈ ఏడాది జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీని టీమ్ఇండియా కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. భారత్ ఈ ట్రోఫీ నెగ్గడంలో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కీలకపాత్ర పోషించాడు. మూడు మ్యాచ్‌లు ఆడి 9 వికెట్లు పడగొట్టాడు. ఆగస్టులో బంగ్లాదేశ్‌తో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌లపై దృష్టిసారించిన వరుణ్.. తాజాగా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌తో యూట్యూబ్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఇందులో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.టీ20 ఫార్మాట్‌లో ఆల్‌టైమ్ ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంచుకోమని చక్రవర్తిని అశ్విన్ కోరాడు. కానీ, ఇప్పటివరకు ఎవరితోనైతే కలిసి ఆడావో వారిలో నుంచే టీమ్ ఎంపిక ఉండాలని చక్రవర్తికి అశ్విన్ షరతు పెట్టాడు. భారత్ నుంచి వరుణ్ ముగ్గురు ఆటగాళ్లను ఎంచుకోగా అందులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేరు. ఆసక్తికర విషయం ఏంటంటే వరుణ్ చక్రవర్తి 2021 టీ20 ప్రపంచకప్ సమయంలో కోహ్లీ సారథ్యంలోనే పొట్టి ఫార్మాట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఈ ఏడాది ఆరంభంలో రోహిత్ శర్మ కెప్టెన్సీలో వన్డేల్లోకి ఎంట్రీ ఇచ్చి ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడాడు. గ్రూప్ దశలో కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లో (5/42) అదరగొట్టాడు.చక్రవర్తి తన డ్రీమ్ టీమ్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్ జోస్ బట్లర్, ఆసీస్ ప్లేయర్ ట్రావిస్ హెడ్‌ను ఓపెనర్లుగా ఎంచుకున్నాడు. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను మూడో స్థానంలో, విండీస్ హిట్టర్ నికోలస్ పూరన్‌ను నాలుగో స్థానంలో తీసుకున్నాడు. వికెట్‌కీపర్‌గా హెన్రిచ్ క్లాసెన్, ఆల్‌రౌండర్లుగా హార్దిక్ పాండ్య, ఆండ్రీ రస్సెల్‌ను ఎంచుకున్నాడు. స్పిన్ కోటాలో సునీల్ నరైన్, రషీద్ ఖాన్‌ను.. పేసర్లుగా జస్ప్రీత్ బుమ్రా, మతీశా పతిరనలకు అవకాశం కల్పించాడు.



# నిర్లక్ష్యం- అణిచివేతపై నాని పోరాటం!



నేచురల్ స్టార్ నాని పుల్ స్వింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. వరుస విజయాలతో దూసుకుపోతున్నాడు.%నేచురల్ స్టార్ నాని పుల్ స్వింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. వరుస విజయాలతో దూసుకుపోతున్నాడు. ఇటీవలే %-%హిట్-3%-%తో మరో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. దీంతో రెట్టించిన ఉత్సాహతో కొత్త సినిమా షూటింగ్ పూర్తి చేస్తున్నాడు. ఇప్పటికే %-%దసరా%-% తర్వాత మరోసారి శ్రీకాంత్ ఓదెలతో మరోసారి చేతులు కలిపిన సంగతి తెలిసిందే. ఇద్దరి కాంబినేషన్ లో %-%ది ప్యారడైజ్%-% ప్రారంభమవ్వడం, కొంత షూటింగ్ చేయడం తెలిసిందే.హిట్ 3%-% సెట్స్ లో ఉండటంతో తాత్కాలికంగా బ్రేక్ వేశారు. రిలీజ్ అనంతరం మళ్లీ యధావిధిగా షూటిం గ్ పున ప్రారంభమైంది. తాజాగా ఇటీవలే మరో కొత్త షెడ్యూల్ మొదలైంది. ప్రస్తుతం ఓ భారీ సెట్ లో షూటింగ్ చేస్తున్నారు. ఇదే సెట్ లో 40 రోజుల పాటు షూటింగ్ జరుగుతుంది. గత వారం జరిగిన షెడ్యూల్ లో హీరో బాల్యానికి సంబంధించిన సన్నివేశాలు చిత్రీకరించారు. ఈ నేపథ్యంలో తాజాగా సినిమాకి సంబం ధించిన స్టోరీ లైన్ లీకైందిఇప్పటికే ఇది భారీ మాస్ చిత్రమని తెలిసింది. దసరాని మించిన మాస్ కంటెంట్ గా వైరల్ అయింది. కానీ పాయింట్ ఏంటి? అన్నది రివీల్ కాలేదు. తాజాగా విషయం లీకైంది. సమాజంలో నిర్లక్ష్యానికి- అణిచి వేత కు గురైన ఓ తెగ కథ ఇది. ఇందులో నాని తన తెగ కోసం పోరాడే యోదుడి పాత్ర పోషిస్తున్నాడు. భిన్న మైన పాత్రలో నాని కనిపిచంనున్నాడు.

# స్లిమ్ సీక్రెట్ చెప్పేసిన నయా నటి!



ఒకప్పుడు హీరోయిన్ గా రాణించిన లయ కెరీర్ పీక్స్ లో ఉండగానే హీరోయిన్ అవకాశాలు వదులుకుని పెళ్లి చేసుకుని స్థిరపడింది-%తమ్ముడు%-% చిత్రంతో లయ కంబ్యాక్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఒకప్పుడు హీరోయిన్ గా రాణించిన లయ కెరీర్ పీక్స్ లో ఉండగానే హీరోయిన్ అవకాశాలు వదులుకుని పెళ్లి చేసుకుని స్థిరపడింది. అప్పటి నుంచి ఇంతవరకూ మళ్లీ సినిమాల వైపు చూడలేదు. తమ్ముడుతోనే రీఎంట్రీ ఇస్తుంది. కానీ అప్పటి లయకు-ఇప్పటి లయకు పెద్దగా వ్యత్యాసం లేదన్నది కాదనలేని వాస్తవం. లయ ఇప్పటికీ హీరోయిన్ మెటీరియల్వయసు జస్ట్ నెంబర్ మాత్రమే అనిపిస్తుంది. లయ వయసిప్పుడు నాలుగు పదులు దాటాయి. 43 రన్నింగ్ లో ఉంది. ఇద్దరు పిల్లల తల్లి. కానీ 30 ఏళ్ల భామలాగే వైరల్ అవుతుంది. మరి ఈ బ్యూటీ సీక్రెట్ ఏంటి? మంచి ఫిట్ నెస్ ప్రియురాలా? యోగా, జిమ్ లాంటివి లైఫ్ లో భాగం చేసుకుందా? అంటే అలాంటిందేమి లేదు. కేవలం మితంగా తినడం ద్వారానే ఇలా ఉన్నట్లు తెలిపిందిపెళ్లికి ముందు నుంచి కూడా మితంగా తినడం అలవాటు అని ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నానని తెలిపింది. కడపు నిండుగా తినడం అన్నది ఇంతవరకూ ఎప్పుడూ జరగలేదని..అందుకే సన్నగా ఉన్నానంది. అలాగే పూర్తి శాఖాహారి అట. కానీ వంటకాలన్ని మాత్రం స్పైసీ గా ఉంటాయట. పప్పు, కూర, పచ్చడి ఏదైనా సరే అన్నంలో పదార్థాలు ఎక్కువగా ఉండేలా చూసుకుంటుందిట.

# చీరకట్టులో అందాల చి.ల.సా

సుశాంత్ హీరోగా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో రూపొందిన 'చి.ల.సౌ' సినిమాతో రుహాని శర్మ హీరోయిన్గా ఇండస్ట్రీకి పరిచయం అయింది.సుశాంత్ హీరోగా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో రూపొందిన 'చి.ల.సౌ' సినిమాతో రుహాని శర్మ హీరోయిన్గా ఇండస్ట్రీకి పరిచయం అయింది. ఆ సినిమాలో నటిగా తన ప్రతిభను కనబర్చింది. సాధారణంగా హీరోయిన్స్ స్కిన్ షో చేస్తేనే గుర్తింపు లభిస్తుంది. కానీ ఈ సినిమాలో ఆమె పూర్తిగా పద్దతైన పక్కింటి అమ్మాయిగా కనిపించినా కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. అంతే కాకుండా ఇండస్ట్రీలోనూ మంచి గుర్తింపు సొంతం చేసుకుని వరుస సినిమా ఆఫర్లు దక్కించుకుంది. సోషల్ మీడియాలో ఈమెకు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. హీరోయిన్గా ఒక మోస్తరు సినిమాల్లో నటించినప్పటికీ ఇన్స్టాగ్రామ్లో దాదాపుగా 15 లక్షల మంది ఫాలోవర్స్ను కలిగి ఉందిరుహాని శర్మ సోషల్ మీడియాలో రెగ్యులర్గా అందమైన ఫోటో షూట్ను షేర్ చేస్తూ ఉంటుంది. సాధారణంగా హీరోయిన్స్ ఇన్స్టాగ్రామ్లో స్కిన్ షో ఫోటో షూట్స్, బోల్డ్ లుక్ ఫోటోలు షేర్ చేస్తూ ఉంటారు. కానీ రుహానీ శర్మ మాత్రం చాలా అరుదుగా మాత్రమే స్కిన్ షో ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. ఎక్కువగా చీర కట్టు ఫోటోలు, నిండైన డ్రెస్లతో, ట్రెడీషనల్ లుక్లో కనిపిస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి చీర కట్టు ఫోటోలతో కన్నుల విందు చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతంచూపు తిప్పనివ్వడం లేదు. రుహాని శర్మ మరోసారి తన అందమైన చీర కట్టు ఫోటోలతో

# దోస్త్ మేరా దోస్త్.. వదిలి క్షణమైనా ఉండలేరు



నవంత రూత్ ప్రభు- కీర్తి సురేష్ స్నేహం గురించి చెప్పాల్సిన పని లేదు.మహానటి%-% చిత్రంలో కీర్తి సురేష్ సావిత్రి పాత్రలో నటించగా, సమంత జర్నలిస్టు పాత్రలో అద్భుతంగా అభినయించిందిసమంత రూత్ ప్రభు- కీర్తి సురేష్ స్నేహం గురించి చెప్పాల్సిన పని లేదు. %-%మహానటి%-% చిత్రంలో కీర్తి సురేష్ సావిత్రి పాత్రలో నటించగా, సమంత జర్నలిస్టు పాత్రలో అద్భుతంగా అభినయించింది. ఆ ఇద్దరి నట ప్రతిభకు ప్రపంచం ఫిదా అయిపోయింది. పరిశ్రమలో నాటి నుంచి వారి స్నేహం చాలా ప్రత్యేకమైనదిగా మారింది.అంతేకాదు ఆ ఇద్దరూ హైదరాబాద్ లో ఉన్నా, చెన్నైలో ఉన్నా కలిసే జిమ్ చేస్తుంటారు. జిమ్ యోగా సెషన్స్ కి కలిసే ఎటెండవుతున్నారు. క్లబ్బు, పబ్బు, రెస్టారెంట్, దుబాయ్ పార్టీ, లేదా ఏదైనా ఎగ్జోటిక్ బీచ్ లొకేషన్ లో కలిసి ఎంజాయ్ చేయాలనే ఆలోచన కూడా వారికి ఎప్పుడూ ఉంది. తాజాగా మరోసారి జిమ్ లో కసరత్తులు చేస్తూ, రెస్టారెంట్ లో రుచికరమైన విందు కోసం ఎదురు చూస్తూ ఈ జోడీ కనిపించారు. కలిసి ఫోటోలు దిగి వాటిని సోషల్ మీడియాల్లో షేర్ చేసారు. అభిమానులు ఈ ఫోటోలు చూసిన వెంటనే వారిని %-%క్యూటీస్%-% అని ముద్దుగా పిలుచుకున్నారు. చాలా మంది వ్యాఖ్యల విభాగంలో హార్ట్ ఈమోజీలను షేర్ చేసారుకెరీర్ మ్యాటర్ కి వస్తే.. కీర్తి తదుపరి తెలుగు ఒరిజినల్ చిత్రం %-%ఉప్పు కప్పురంబు%-%లో కనిపించనుంది. జూలై 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ విచిత్రమైన సామాజిక వ్యంగ్య చిత్రాన్ని ఎల్లనార్ ఫిల్మ్స్ పతాకంపై రాధిక లావు నిర్మించారు. ఐ.వి. శశి దర్శకత్వం వహించారు.



## దోస్త్ మేరా దోస్త్..

# వదిలి క్షణమైనా ఉండలేరు

సమంత రూత్ ప్రభు- కీర్తి సురేష్ స్నేహం గురించి చెప్పాల్సిన పని లేదు. %-%మహానటి%-% చిత్రంలో కీర్తి సురేష్ సావిత్రి పాత్రలో నటించగా, సమంత జర్నలిస్టు పాత్రలో అద్భుతంగా అభినయించిం%సమంత రూత్ ప్రభు- కీర్తి సురేష్ స్నేహం గురించి చెప్పాల్సిన పని లేదు. %-%మహానటి%-% చిత్రంలో కీర్తి సురేష్ సావిత్రి పాత్రలో నటించగా, సమంత జర్నలిస్టు పాత్రలో అద్భుతంగా అభినయించింది. ఆ ఇద్దరి నట ప్రతిభకు ప్రపంచం ఫిదా అయిపోయింది. పరిశ్రమలో నాటి నుంచి వారి స్నేహం చాలా ప్రత్యేకమైనదిగా మారింఅంతేకాదు ఆ ఇద్దరూ హైదరాబాద్ లో ఉన్నా, చెన్నైలో ఉన్నా కలిసే జిమ్ చేస్తుంటారు. జిమ్ యోగా సెషన్స్ కి కలిసే ఎటెండవుతున్నారు. క్లబ్బు, పబ్బు, రెస్టారెంట్, దుబాయ్ పార్టీ, లేదా ఏదైనా ఎగ్జోటిక్ బీచ్ లొకేషన్ లో కలిసి ఎంజాయ్ చేయాలనే ఆలోచన కూడా వారికి ఎప్పుడూ ఉంది. తాజాగా మరోసారి జిమ్ లో కసరత్తులు చేస్తూ, రెస్టారెంట్ లో రుచికరమైన విందు కోసం ఎదురు చూస్తూ ఈ జోడీ కనిపించారు. కలిసి ఫోటోలు దిగి వాటిని సోషల్ మీడియాల్లో షేర్ చేసారు. అభిమానులు ఈ ఫోటోలు చూసిన వెంటనే వారిని %-%క్యూటీస్%-% అని ముద్దుగా పిలుచుకున్నారు. చాలా మంది వ్యాఖ్యల విభాగంలో హార్ట్ ఈమోజీలను షేర్ చేసారుకెరీర్ మ్యాటర్ కి వస్తే.. కీర్తి తదుపరి తెలుగు ఒరిజినల్ చిత్రం %-%ఉప్పు కప్పురంబు%-%లో కనిపించనుంది. జూలై 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ విచిత్రమైన సామాజిక వ్యంగ్య చిత్రాన్ని ఎల్లనార్ ఫిల్మ్స్ పతాకంపై రాధిక లావు నిర్మించారు. ఐ.వి. శశి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో కీర్తి సురేష్, సుహాస్, బాబు మోహన్, శత్రు, తాళ్ళూరి రామేశ్వరి తదితరులు నటించారు.సమంత రూత్ ప్రభు ఇటీవల విడుదలైన తెలుగు హర్రర్ కామెడీ చిత్రం %-%శుభం%-%తో నిర్మాతగా అరంగేట్రం చేసింది. సొంత బ్యానర్ ట్రలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన ఈ చిత్రానికి ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహించారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, శ్రీయ కొంతం కీలక పాత్రలు పోషించారు.



# ఈమె ఏజ్ 53 అంటే మీరు నమ్ముతారా..?

%ఇండియన్ సిల్వర్ స్క్రీన్పై ఆరు పదుల వయసు దాటిన హీరోలు ఉన్నారు కానీ హీరోయిన్స్ మాత్రం తక్కువ వయసుకే కనుమరుగు అవుతారు.ఇండియన్ సిల్వర్ స్క్రీన్పై ఆరు పదుల వయసు దాటిన హీరోలు ఉన్నారు కానీ హీరోయిన్స్ మాత్రం తక్కువ వయసుకే కనుమరుగు అవుతారు. హీరోయిన్ అంటే రెండు పదుల వయసు నుంచి మూడు పదుల వయసు మధ్యలో ఉండాలి అనే భావన ఉండేది. కానీ ఇప్పుడు ఉన్న హీరోయిన్స్లో కొంతమంది ఆ భావన తొలగించారు. అయిదు పదుల వయసు దాటినా మూడు పదుల వయసు అందంతో కవ్విస్తున్నారు. అందుకే అయిదు పదుల వయసులో కూడా హీరోయిన్గా నటించడం ద్వారా సర్ప్రైజ్ చేస్తున్నారు. అయిదు పదుల వయసు దాటినా కూడా హీరోయిన్గా నటించే ముద్దుగుమ్మల్లో టబు ముందు ఉంటారు. ఈమె ఇప్పటికీ వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తుంది.తెలుగులో కూలీ నెం.1 సినిమాలో హీరోయిన్గా నటించడం ద్వారా అందరికి పరిచయం అయిన టబు ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోలేదు. టాలీవుడ్తో పాటు బాలీవుడ్లోనూ ఈమె జర్నీ మొదలైంది. ఒకానొక సమయంలో ఈమె సౌత్ ఇండియన్ సినిమాలకు పూర్తిగా దూరం అయింది. తెలుగు సినిమా ఆఫర్లు వచ్చినా కూడా ఎక్కువగా హిందీ సినిమాలు చేసింది. హిందీలో దాదాపు అందరు స్టార్ హీరోలకు జోడీగా నటించింది. ఈ జనరేషన్ హీరోలతో కాకుండా 1990,2000 హీరోలతో ఈమె నటించింది. ఇప్పటికీ సినిమాలు చేస్తున్న ఈమె సోషల్ మీడియాలో రెగ్యులర్గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి తన అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేసిందిఇన్స్టాగ్రామ్లో మూడు మిలియన్ల కంటే ఎక్కువ మందిని తన ఫాలోవర్స్గా చేర్చుకున్న టబు రెగ్యులర్గా ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. అయిదు పదుల వయసులో చేరి మూడు ఏళ్లు అవుతున్నా కూడా ఇప్పటికీ ఈమె మూడు పదుల వయసు అందగత్తె అన్నట్లుగానే ఉంటుంది. ఈమె రెగ్యులర్గా షేర్ చేసే ఫోటోలను చూస్తూ ఉంటే నిజంగా ఆశ్చర్యం వేస్తుంది. ఈమె ఈ వయసులో కూడా ఇంత అందంగా ఎలా ఉంది అంటూ చాలా మంది కామెంట్ చేస్తూ ఉంటారు. ఇప్పటి వరకు పెళ్లి చేసుకోని ఈమె ఫ్యామిలీ లైఫ్ ను మిస్ అవుతుంది కదా పాపం అంటూ అభిమానులు అంటూ ఉంటారు. సోషల్ మీడియాలో ఈమె ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana Cell: 9705043131, 9948462690